
# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 6, మే 2025 | 16 పేజీలు


## జగిత్యాల జిల్లాలో భూకంపం

భయభ్రాంతులకు గురైన ప్రజలు

కొందరు ఇంటి నుండి బయటకు వచ్చిన ఇచ్చిన వైనం

రెక్టర్ స్కేల్ పై 3.9 గా నమోదు

2లో..



2 లో..

# నక్సలైట్లు వనం వీడి జనంలోకి రావాలి

## కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

నక్సలైట్లు వనం వీడి జనంలోకి రావాలని కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం రామగుండం ఎన్టిపిసిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మాజీ సిఎం కెసిఆర్, ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డిలు కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయడం లేదని అంటున్నారని, తెలంగాణకు రూ.12 లక్షల కోట్లను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్లపై నిషేధం విధించిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నక్సలైట్లపై నిషేధం ఎత్తివేసే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. ప్రజా సంఘాల పేరిట కొంతమంది వచ్చి ముఖ్యమంత్రిని కలిస్తే వారికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చర్చలు జరపాలని పిలుపునివ్వడం సిగ్గుచేటు అని అన్నారు. దుద్దిల్ల శ్రీపాద రావు లాంటి మహానేతనే చంపారని, కేంద్ర బలగాలను బాంబులు పెట్టి చంపితే చూస్తూ ఊరుకుంటారా ప్రశ్నించారు.

ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ నాయకులను చంపిన నక్స్కలెట్లతో చర్చలు జరపడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. ఇది శాంతి భద్రతల సమస్యగా చూడాలని సామాజిక కోణంగా చూడకూడదని ఆయన అన్నారు. ఇప్పటికీ అడవుల్లో ల్యాండ్ మైన్స్ పెట్టి పోలీసులు బలగాలను మట్టి పెడుతున్న నక్స్కలెట్లను వెనకేసుకు రావడం అన్యాయం అన్నారు ఆదివాసీలు ఎవరు కూడా తుపాకులు పట్టుకోరని ఎవరిని చంపారని ఆయన అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇచ్చిన ఆరు గ్యాంరెటీలు అమలు చేయడం విఫలం అయ్యిందని అన్నారు.



2 లో..

## బడుగు బలహీన వర్గాల సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి**

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం రాజారాంపల్లి, కీచులాటపల్లి ఎల్లాపూర్ గ్రామాల్లో రూ. 20 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. కీచులాటపల్లి గ్రామం నుండి మల్లాపూర్ కు వెళ్లే రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎల్లాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని, ఐదు గ్యారంటీల్లో ఉచిత బస్సు, ప్రతి ఇంటికి 200 యూనిట్లు కరెంటు ఉచితం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు.

## కర్రె గుట్టలపై పేలిన.. ఐఈడీ బాంబులు

ఇద్దరు సైనికులకు తీవ్రగాయాలు..

రాష్ట్రంలో చర్చానీయాంశంగా బండి సంజయ్ వ్యాఖ్యలు..



2 లో..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్‌లో భాగంగా చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల్లోని కర్రెగుట్టపై గత 15రోజులుగా నిరంతరంగా కుంబింగ్ నిర్వహిస్తునే ఉన్నాయి. అందులో భాగంగానే సోమవారం ఉదయం కర్రెగుట్ట కొండపై ఉన్న అభయారణ్యంలో ఎస్‌టిఎఫ్

## బీర్ పూర్ మండలంలో ఈదురు గాలుల బీభత్సం

కన్నెర్ర చేసిన ప్రకృతి ..

రైతులకు భారీ నష్టాలను మిగిల్చిన వడగండ్ల వాన..

నేలకు ఒరిగిన వరి

183 ఎకరాలలో వరి పంట నష్టం..

53 ఎకరాలలో నేలరాలిన మామిడి...

ఎక్కడికి అక్కడ విరిగిపడిన కరెంటు స్తంభాలు ..

విరిగిపడిన వృక్షాలు..

ధ్వంసమైన దేవాలయ పరిసరాలు



2 లో..

బీర్‌పూర్, ప్రభాతవార్త

## కర్రెగుట్టపై పేలిన.. ఐఈడి బాంబులు..

మొదటి పేజి తరువాయి..

పోలీస్ బలగాలు గాలింపు చర్యలు చేస్తుండగా, మావోయిస్టులు అమర్చిన ఐఈడి బాంబులు పేలడంతో ఎస్‌టిఎఫ్‌కు చెందిన ఇద్దరు జవాన్లు తాన్‌సింగ్, అమిత్ పాండేలకు తీవ్రంగా గాయాలు కావడంతో పోలీసు ఉన్నతాధికారులు హుటాహుటిన వారిని సమీపాన ఉన్న బీజాపూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీస్ వర్గలు పేర్కొన్నాయి. మావోయిస్టు పార్టీని 2026 మార్చి 31కల్ల కుకటి వేళ్లతో పేకిలిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఇప్పటికే పలుమార్లు హెచ్చరించడం జరిగింది. పాతిక సంవత్సరాలుగా చత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న 300 కిలోమీటర్లలో ఉన్న కర్రెగుట్ట ప్రాంతాన్ని మావోయిస్టులు వారి ఉద్యమానికి ఈ ప్రాంతాన్ని షెల్టర్‌జోన్‌గా వాడుకున్నారు. పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాల సూచనలతో కర్రెగుట్టపై భారీ ఎత్తున్న మావోయిస్టు బలగాలు భారీ ఎత్తున్న సంచారిస్తున్నాయి. తలదాచుకున్నాయన్న పక్కా సమాచారంతో ఇప్పటికి 15రోజులుగా సుమారు 10వేల పై చిలుకు పోలీస్ భద్రత బలగాలు కర్రెగుట్టను జల్లెడ పడుతున్న పోలీసులు అనుకున్నంత మావోయిస్టుల సంఖ్య ఈ రోజు వరకు వారికి తారాస పడకపోవడం చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు రెండు రాష్ట్రాల పోలీస్ యంత్రాంగాన్ని విస్మయాన్ని గురిచేస్తుంది. కర్రెగుట్టల అపరేషన్‌లో భాగంగా 1-2 ఎన్‌కౌంటర్లు జరుగగా, రెండు డంపులు పోలీసులకు లభ్యమయ్యాయి. కర్రెగుట్టలో పోలీసుల అంచనాల మేరకు మావోయిస్టుల ఆచూకీ లభించడం లేదు. మావోయిస్టు నక్సల్స్ వారి భద్రత కోసం పోలీసు బలగాలు వారి వద్దకు చేరకుండా గతంలో గుట్టచుట్టూ మందుపాతరలు, ఐఈడిలు అమర్చమాని, ఆదివాసీలు గుట్టపైకి రావద్దని గతంలోనే వారు సమాచారం ఇవ్వడం జరిగింది. పోలీసు బలగాలు గాలింపు చర్యల్లో అక్కడక్కడ దూరదృష్టవశాత్తు ఐఈడిలు పేలడం వారికి ప్రాణసంకటంగా మారింది. ఆపరేషన్ కగార్‌ను కర్రెగుట్టలపై అమలు చేయడంతో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీల నేతలు ఒకటికి రెండు సార్లు మెట్టుదిగి, శాంతి చర్చలకు తాము సిద్ధమేనని, నెల రోజుల పాటు తుపాకులు పక్కన పెడుతామని చేసిన విజ్ఞప్తులకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకుండా పోయింది. మావోయిస్టులకు మద్దతుగా పౌరహక్కుల సంఘాలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని విజ్ఞప్తులు చేయడం ఉధృతం కాగా, ఆదివారం నాడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మావోయిస్టు నక్సల్స్‌తో మాటల్లేవ్.. శాంతి చర్చలు అంతకన్న లేవ్.. తుపాకులు కింద దించి లొంగిపోవాలని బండి సంజయ్ ప్రకటించడంతో ఒక్కసారిగా తెలంగాణ ప్రాంతంలో మావోయిస్టులు ప్రభుత్వాల మధ్య శాంతి చర్చలు చర్చానీయాంశంగా మారిపోయింది. ఇప్పటికైన భారత ప్రభుత్వం మావోయిస్టులు సైతం ఇతర విప్లవ పార్టీల నక్సల్స్ సైతం అందరం భారత పౌరులమేనన్న విషయాన్ని గుర్తేరిగి శాంతి చర్చలు జరుగాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు.

## నక్సలైట్లు వనం వీడి జనంలోకి రావాలి

మొదటి పేజి తరువాయి..

ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు కందుల సంధ్యారాణి, బలుమూరి వనిత, అమరేందర్ రావు, మెరుగుహనుమంతు గౌడ్, ఖ్యాతం వెంకటరమణ, సోమారపు లావణ్య, పెద్దపల్లి రవీందర్, గుండవేన భూమయ్య, మచ్చ విశ్వాస్, శ్యాం పటేల్, నవీన్ గౌడ్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో భూకంపం

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

జగిత్యాల లలో సోమవారం సాయంత్రం 6 గంటల 50 నిమిషాలకు భూమి భూమికంపించింది. సుమారు ఐదు సెకండ్ల పాటు భూమి కంపించడంతో ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలు భయాందోళన చెందారు. భూమి కనిపించడంతో ఇంట్లోని వస్తువులు చిన్నపాటి కుదుపులకు గురయ్యాయి. కొందరు ఇళ్లలో నుండి బయటకు వచ్చి ఏమి జరుగుతుందో అని భయభ్రాంతులకు గురయ్యారు స్వల్ప భూకంపం కారణంగానే భూమి కం పించినట్లుగా భావించి ఊపిరి పీల్చుకున్నారు.

# బీర్ పూర్ మండలంలో ఈదురు గాలుల బీభత్సం

బీర్‌పూర్, ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం రాత్రి సమయంలో కురిసిన భారీ వడగండ్ల వర్షాలతో ఈదురు గాలులతో తీవ్ర నష్టం వాటిల్లింది.

**ఈదురు గాలుల బీభత్సం ..**

వడగండ్ల వర్షంతో పాటు వీచిన ఎదురుగాలులో భారీ బీభత్సం సృష్టించాయి. మండలంలోని పలు గ్రామాలలో రేకుల షెడ్లు, దేవాలయ లు, చిన్నచితక గుడిసెలు ఈదురు గాలులకు నేలమట్టమయ్యాయి.

**మండలంలో 183 ఎకరాలలో వరి పంట నష్టం..**

మండలంలో అన్ని గ్రామాలలో దాదాపుగా 183 ఎకరాలలో వరి పంట నష్టం జరిగినట్టు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ఈ ప్రాథమిక అంచనా ప్రకారం పంట నష్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని రైతులు తమ పంట నష్టం వివరాలను తమ తమ గ్రామాల పరిధిలోని వ్యవసాయ అధికారులకు తెలియపరచాలని మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ తెలిపారు.

**మామిడి పంట 53 ఎకరాల లో నష్టం..**

మండలంలోని వివిధ గ్రామాలలో మామిడి తోటలలో వీచిన ఈదురుగాలులతో ప్రాథమిక అంచనా ప్రకారం 53 ఎకరాలలో మామిడి పంట నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు. అంచనా మరింత పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు తెలిపారు.

**విరిగిన ఎలక్ట్రిక్ స్తంభాలు, ధ్వంసమైన ఆలయ పరిసరాలు ..**

బలంగా విచిన ఈదురు గాలులతో తుంగూరు గ్రామంలో ఆలయ పరిసరాలలో మరియు చుట్టూ ప్రాంతాలలో దాదాపుగా చాలావరకు ఎలక్ట్రిక్ స్తంభాలు విరిగిపోయాయని తెలిపారు. ఈదురు గాలులతో శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి ఆలయనికి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. భారీ గాలులకు రాతి ధ్వజస్తంభం నేల కూలిందని గుడి చుట్టూ వేసిన రేకులు చెల్లాచెదురుగా ఎగిరిపోయాయని దాదాపుగా మూడు లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

**వడగండ్లతో కురిసిన భారీ వర్షం..**

మండలంలోని వివిధ గ్రామాలలో ఒక్కసారిగా వడగండ్లతో భారీ వర్షం కురిసిందని దాదాపుగా చిన్నచిన్న రాళ్ల నుండి కేజీ వరకు బరువు ఉండేటువంటి వడగండ్లు వర్షం కురిసిందని



స్థానికులు తెలిపారు. నేల కూలిన భారీ వృక్షాలు రహదారులన్నీ దిగ్బంధం ..ఒకేసారి ఈదురు గాలులతో వడగండ్లతో వర్షం కురవడంతో రోడ్డుకు ఇరువైపులా భారీ వృక్షాలు నేలకొరిగాయి. చాలావరకు వృక్షాలు కొమ్మలు వీరికి వేలాడుతూ కనిపించాయి. రోడ్డుకు ఇరువైపులాఎక్కడ చూసినా విరిగిన చెట్లు భారీ భారీ వృక్షాలు నేలకూరడంతో అసలు ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందారు. కొన్ని గ్రామాలకే పరిమితమైన ఈదురు గాలుల బీభత్స వం ఏంటని అసలు ఏం జరుగుతుందోదని ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు. వడగండ్ల వానతో రైతులకు పంటకు భారీ నష్టం.. ఒకేసారి అకస్మాత్తుగా సంబంధించిన వర్షాలతో వడ్ల బీట్లలో దాన్యం పోసిన రైతులు అకస్మాత్తుగా సంభవించిన వర్షానికి ఏం చేయాలో ఎలా కాపాడుకోవాలో తెలియక అయోమయానికి గురయ్యారు. అకాల వర్షానికి ధాన్యం మొత్తం తడిచిందని కొన్నిచోట్ల ధాన్యం వరదలకు కొట్టుకపోవడం జరిగిందని రైతులు తెలిపారు.

**గ్రామాలన్ని అందాకారం..**

రాత్రి కురిసిన భారీ వర్షాలతో సోమవారం సాయంత్రం వరకు కూడా కరెంట్ సరఫరా లేకపోవడంతో గ్రామాలన్ని అందాకారంగా మారాయి. ఈదురు గాలులకు నేలకొరిగిన స్తంభాలు తెగిన వైర్లు ప్రిపేర్ చేయడానికి సమయం పడుతుండటంతో దాదాపు అంధకారంలోనే ఒక రోజు వరకు గడిచిపోయిందని స్థానికులు తెలిపారు.

**ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి రైతులందరికీ తగిన నష్టపరిహారం చెల్లించాలి..**

**రైతు అడేపూ తిరుపతి.. .**

గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో దాదాపుగా తన ఒక్కడికే నాలుగు ఎకరాలు వరకు పంట నష్టం జరిగిందని పంట చేతికి కచ్చే సమయంలో ఇలా జరగడం చాలా బాధగా ఉందని దాదాపుగా నా ఒక్కడికే రెండు నుండి మూడు లక్షల పంట నష్టం వాటిల్లిందని ప్రకృతి వైపరీత్యం వలన చాలా నష్టపోయామని చాలామంది రైతులు నష్టపోయారని పెట్టుబడి కూడా తిరిగి రాకపోవడం ప్రకృతి వైపరీత్యం తమ పాలిట శాపంగా మారిందని ప్రభుత్వం రైతులు బాధలు అర్థం చేసుకొని పంట నష్టాన్ని పూర్తిగా అంచనా వేసి రైతులందరికీ నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.

**పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేస్తున్నాము. మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్.**

మండలంలోని వివిధ గ్రామాలలో ఇప్పటివరకు జరిగిన పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేశామని 183 ఎకరాల పంట నష్టం జరిగిందని ఈ అంచనా ఇంకా పెరిగే అవకాశం ఉండొచ్చు లేదా తగ్గే అవకాశం ఉండొచ్చని తెలిపారు. పంట నష్టం జరిగిన రైతులందరీ వివరాలను మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ అధికారులు సేకరించి ప్రభుత్వ దృష్టికి పంపిస్తున్నారని ఎవరైనా తమ పంట నష్టం వివరాలను నమోదు చేసుకుని వారు వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని ప్రతి ఒక్క రైతుకు జరిగిన పంట నష్టం వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామని తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజి తరువాయి..



ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేశామని ప్రతి ఇంటికి రూ. 5 లక్షలు ఇస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేలు అందిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువత కోసం 60 వేల ఉద్యోగాలు అందించామన్నారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో అవమానాలు పొందామన్నారు. నియోజకవర్గానికి రూ. 30 కోట్ల నిధులు త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తండాలలో లింకు రోడ్లకు నిధులు మంజూరు చేస్తామన్నారు. జనాభాకు తగ్గట్టుగా నిధులు కేటాయించడం కోసం బీసీ కులగనన చేసామన్నారు. ప్రతి పేదవారికి సన్నబియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గానికి రూ. 20 కోట్లు నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. గత నాలుగు పర్యాయాల నుండి ఎమ్మెల్యేగా ఓడిపోయానని, అవమానాలు, బాధలు నేను, నా కార్యకర్తలు భరించారని, కాంగ్రెస్ అభివృద్ధి చేస్తుందని , కుటుంబ పాలన అంతమొందించాలని ధర్మపురి ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. నా ప్రాణం ఉన్నంతవరకు ధర్మపురి నియోజవర్గ సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలోని నర్సింని పేట గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో వండిన భోజనాన్ని మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశి దళిత ఇంట్లో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆర్డీవో మధుసూదన్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, నాయకులు తాటిపర్తి శోభారాణి, కాసు గంటి రాజేందర్ రావ్, ఒరగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, కడా రి తిరుపతి, సింగ సాని విజయలక్ష్మి ్మ స్వామి, పూసాల తిరుపతి, చెట్ల కిషన్, తడగొండ రాజు, ఇస్లావత్ రవి నాయక్, కుంచె రాజేందర్, దీకొండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రాధాన్యత క్రమంలో అమలు

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వ జారీ చేసిన నిబంధనలో ప్రకారం కట్టుదిట్టంగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టంపై సుల్తానాబాద్ మండలం మినహా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ధరణి చట్టం, భూ భారతి చట్టం మధ్య వ్యత్యాసాలను స్పష్టంగా రైతులకు వివరించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లాలో మే ఐదు నుంచి మే 19 వరకు వెలిగేడు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం క్రింద భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని రెవెన్యూ సదస్సు లలో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థా యిలో జూన్ 2 వరకు పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కోర్టు కేసుల సమస్యలు, కుటుంబ వివాదాల సమస్యలు మినహాయించి మిగిలిన అన్ని రకాల సమస్యలను భూ భారతి చట్టం వినియోగించి పరిష్కరిస్తామని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో సమగ్ర రికార్డు నిర్వహిస్తున్నామని, ఆర్ఎస్ఆర్, అసైన్మెంట్ సమస్యలు, సాధా ్రబైనామా దరఖాస్తులు, పార్ బీ సమస్యలు, ఇతర వివిధ రకాల భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద మన జిల్లాలో ఆన్‌లైన్ ఆఫ్ ్రలైన్ మొత్తం కలిపి సుమారు 47 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. గత వాన కాలం ఎటువంటి సమ స్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పట్టిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 20న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికులు విజయవంతం చేయాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్జీ 1 కార్యదర్శి మెండే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ ఇంక్లయిన్ ఏరియా, వర్క్‌షాప్‌లలో దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికులను యజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు కార్మికులకు అనుకూలమైన 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ మార్చిందని, తక్షణమే కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, కోల్ ఇండియా ఒప్పందాలు సింగరేణిలో అమలు చేయాలని తదితర డిమాండ్లతో 2025 మే 20న దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని దేశంలోని కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు పిలుపు నిచ్చాయన్నారు. కార్మిక హక్కుల రక్షణ కోసం, ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజాస్వామ్య హక్కులను



కాపాడుట కోసం జరుగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్షులు ఆరెపల్లి రాజమోళి, అన్నబోయిన శంకరన్న, పిండం సమ్మయ్య, తాళ్ల శ్రీనివాస్, బూరుల రాములు, జి.దుర్గాప్రసాద్, నంది నారాయణ, సంతోష్ కుమార్, బాదే రవి, కే.సంతోష్, బొడ్డుపల్లి రవి, బొద్దుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలుల బీభత్సం

**తుంగూర్ గ్రామ శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భారీ నష్టం**

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామంలోని శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కు ఆదివారం రాత్రి వీచిన ఈదురు గాలుల వలన భారీ నష్టం సంభవిం చిందని ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు. ఆదివారం రాత్రి వడగండ్ల వానతో భారీ ఈదురు గాలులు వీయడంతో గుడి పరిసరాలలో చుట్టూ వేసినటువంటి రేకులు పూర్తిగా తొలగిపోయి చిందరవందరగా పడిపోయినాయి. ఆలయం ముందు పరిసరాలలో భారీ రాతి ధ్వజస్తంభం విరిగిపోయి నేలకొరిగింది. ఉదయం వేళలో ఆలయ పరిసరాలు చిందర వందరగా విరిగి పోయిన పైపులు విరిగి పోయిన ఎలక్ట్రిక్ స్తంభాలతో ధ్వజస్తంభం పూర్తిగా విరిగిపోవడంతో ఆలయానికి భారీ నష్టం వాటిల్లినట్టు తెలిపారు. దాదాపుగా ఆలయానికి మూడు లక్షల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పుడిప్పుడే దినదిన అభివృద్ధి చెందుతున్న దేవాలయం కొద్ది రోజుల ముందు నిర్మించిన ధ్వజస్తంభం నిర్మాణం అకస్మాత్తుగా పడిపోవడంతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆలయాన్ని గ్రామ ప్రజలంతా కలిసి ఐక్యంగా అభివృద్ధి చేసుకుంటున్న సమయంలో ఇలా జరగడం చాలా బాధాకరంగా ఉందని తెలుపుతున్నారు. శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఎండోమెంట్ పరిధిలో లేనప్పటికీ ప్రజలంతా కలిసి ఐక్యంగా ఇప్పటివరకు అభివృద్ధి కానీ ఈ సమయంలో



ప్రకృతి వైపరీత్యం వలన నష్టం వాటిల్లడం వలన ఆలయంలో ప్రకృతి వైపరీత్యం వలన జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేసి ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని ఆలయ ధ్వజస్తంభం రేకుల పునర్నిర్మానంకు సహకరించాలని ఆలయ ధర్మకర్తలు, గ్రామస్తులు కోరుచున్నారు.

# ఘనంగా ప్రేమ్ సాగర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో సోమవారం ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు మార్కా సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసినారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని సేవలు ప్రజలకు అందించాలని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సిరి శెట్టి రాహుల్ యూత్ నాయకులు రాచర్ల రాకేష్ తాళ్లపల్లి సునీల్ బండారి కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ



రాయమల్లు క్యాతం వెంకన్న చీపతి మహేష్ కొండ్ర లక్ష ్మణ్ మాట్ల కుమారస్వామి రాచర్ల ఓదెలు రేగుల సదానందం చెరుకు సందీప్ ఎలాబోత్నార శ్రావణ్ పచ్చిమట్ల కొమురయ్య రాచర్ల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు

# ఇశ్రాజపల్లిలో మలక మల్లన్న బోనాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలం లోని ఇశ్రాజపల్లి లో యాదవ సంఘం ఆధ్వర్యంలో మలక మల్లన్న బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ళ మధ్య శివశత్తుల పూనకాలతో యువతీ, యువకుల ఆటపాటలతో మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకుని మహిళలు మంగళ హారతులతో భక్తి శ్రద్ధల తో మలక మల్లన్న ఆలయం వద్దకు తరలి వచ్చి ఆలయం చుట్టు ప్రదక్షి ణ చేసి స్వామి వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పది సంవత్సరాల తర్వాత మలక మల్లన్న బోనాల పండుగను యాదవ సంఘ సభ్యులు వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు, మహిళలు, యువతీయువకులు పాల్గొన్నారు



## నేరాలు-దారుణాలు

# హత్యా యత్నం కేసులో నిందితుడు అరెస్టు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కట్టుకున్న భార్యను అంతమొందించేందుకు ప్రయత్నించిన నిందితున్ని వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. పూర్తి వివరా లిలా ఉన్నాయి. నగరంలోని సిక్కువాడిలోని అమ్మ మెస్‌లో వంట పని చేస్తున్న అన్నమనేని మంజులను ఆమె భర్త అన్నమనేని కొమురయ్య హత్య చేయాలని ప్రయత్నించాడు. హోటల్‌లోని పొయ్యిపై ఉన్న వేడి కూరను మంజుల మీద పోయడంతో ఆమె ముఖం, ఛాతి , వీపు భాగాల్లో తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి. హోటల్ యజమాని విజయ్ వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా మంజులను ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై గుడిపెల్లి రాజన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో భాగంగా నిందితుడు అన్నమనేని కొమురయ్యను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అనంతరం అతడిని న్యాయస్థానంలో హాజరుపరిచి జైలుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కొమురయ్యకు మొదటి నుండి తన భార్యపై అనుమానం ఉండేది. అంతేకాకుండా, భార్య మంజుల గతంలో మహిళా పోలీస్ స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేసింది. దీని కారణంగా కొమురయ్య తన భార్యపై కక్ష పెంచుకుని ఆమెను చంపాలని ప్రయత్నించాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు ఈ కేసుపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# వివాహిత ఆత్మహత్య

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన ఆదివారం రాత్రి వివాహిత మానసిక పరిస్థితి బాగా లేక ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది వివరాలకు వెళితే జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన వివాహిత శారద గత కొద్దిరోజులుగా మతిస్థిమితం లేక బాధపడుతున్నడటతో ఆమె భర్త అజయ్ కుమార్ కరీంనగర్లోని మానసిక వైద్యుల తో చికిత్స చేయించి న ఫలితం లేకుండా పోయింది ఆదివారం రాత్రి బహిర్భూమికి వెళ్ళొస్తానని చెప్పి ఇంటిముందు రేకుల షెడ్డులో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడింది మృతురాలి తండ్రి రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# సంఘ భవనానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల పట్టణ పెయింటర్స్ అసోసియేషన్ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల పట్టణ పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు బద్దం జగన్ ,పంబాల రామ్ కుమార్,కూతురు రాజేష్,క్యాదసు నవీన్, అధ్యక్షులు మర్రి శంకర్, ప్రధాన కార్యదర్శి పూదరిమల్లేశం ,ఉపాధ్యక్షులు రవి, పిర్దోస్, మహేష్, పసుల దేవయ్య , గోడిసెల ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడలో భూకంపం

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలో సోమవారం సాయంత్రం భూకంపం సంబంధించింది. ఓవైపు ఉరుములు మెరుపులు, మరోవైపు భూకంపం ప్రజలను హడలెత్తించింది. భూమి కుదుపులతో ప్రజలు ఆందోళనతో ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేలుపై 3.6గా నమోదు కాగా 3 సెకన్ల పాటు భూకంపం సంభవించింది.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



బాల్యం ప్రతి ఒక్కరికి ఎన్నో జ్ఞాపకాలను ఇస్తుంది, చిన్ననాటి ఆ మధురానుభూతులు ఎప్పుడు నెమరేసుకున్న మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది, అలాంటి బాల్య మిత్రులు 27 సంవత్సరాల తర్వాత కలిస్తే ఆనందానికి హాజరు లేకుండా పోయాయి. కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో 199899 సంవత్సరం లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన పదవతరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. అప్పటి పదో తరగతి విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. పైడిమడుగు గ్రామంలోని భక్తులమర్రి వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు సుమారు ఏభైమంది ఎక్కడున్న వారం కోసారి ఓ మొక్క నాటాలని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాయింట్ సెక్రెటరీకి సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని కుమ్మరి శాలివాహన యువజన సంఘ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ కోరుట్ల జాయింట్ సెక్రటరీగా గెలుపొందిన చిలివేరి రాజశేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మారుపాక రాజ భూమయ్య మాట్లాడుతూ ఇలాంటి పదవులు మరెన్నో స్వీకరించాలని రాజశేఖర్ ను అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు దుంపటి రవి ప్రధాన కార్యదర్శి కోలేటి రాజారాం కోశాధికారి చిలువేరి గంగారం, సభ్యులు గంగారం, రాములు, సుధాకర్, మహేష్, జలపతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

భీమారం, ప్రభాతవార్త :



మండలంలోని గోవిందారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు జిర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అంగండి ఆనంద్ ఆధ్వర్యంలో మండల్ సెకండ్ టాపర్గా నిలిచిన పల్లికొండ పవన్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పి రాబోయే రోజుల్లో మంచి విద్యను అభ్యసించి ఉన్నంత శిఖరాలకు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హస్పక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పుల్లూరి ఉమాదేవి, తోపాటు ఉపాధ్యాయుల బృందం, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు, నీరేటి మల్లేశం, పేట నారాయణ, పుల్లూరి దేవయ్య, కాంగ్రెస్ యూత్ నాయకులు, చెక్కపల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వాసికి డాక్టరేట్

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి కోరుట్ల పట్టణానికి చెందిన కోలా రమేష్ పరిశోధన పట్టా అందుకున్నారు. ఉస్మానియా విద్యా విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్ పారిపల్లి పర్యవేక్షణలో ఖిఖిసెల్ఫ్ ఎస్టీమ్ అండ్ కోపింగ్ స్ట్రాటజిస్ ఆఫ్ స్టూడెంట్ రిపేరింగ్ ఫర్ కాంపిటేషన్ ఎగ్జామ్ ఇన్ తెలంగాణ స్టేట్ ఎస్టడీ" అనే పరిశోధన గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించాడు. దీనిని పరిశీలించిన పరీక్షల విభాగం అధికారులు డాక్టర్ డిగ్రీని ప్రకటించారు. కోల రమేష్ ప్రతిష్టాత్మకమైన యూజీసీ నెట్ జేఆర్ఎఫ్ సాధించి తన పరిశోధనలు కొనసాగించారు. అనేక జాతీయ సెమినార్లో పాల్గొని పరిశోధన పత్రులను సమర్పించాడు. ఇతని పరిశోధన పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పట్టా అందుకున్నందుకు రమేష్ ను తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీలు ధర్మపురి అరవింద్, బండి సంజయ్ పట్టణ ప్రముఖులు అభినందించారు

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ

భీమారం, ప్రభాతవార్త:



ఇటీవల ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని సోమవారం ఉదయం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల సీఎంను కలిశారు. సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడానికి తమ కమిటీ అధ్యయనం చేసి నివేదిక తయారు చేస్తుందని డా. వినోద్ అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అనిల్ ఈరవత్రి అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి సహకారం తో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డీ ఆదేశాల మేరకు లబ్దిదారులకు అందజేశారు. ఐలేని రాజశేఖర్ రూ. 17వేల 5వందల చెక్కును అందజేశారు. చెక్కు మంజూరు కి కృషిచేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు లబ్ది దారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మేధారి లాజర్, మాజీ సర్పంచ్ ఉరుమడ్ల నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు బండారి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మార్గం నవీన్, మ్యాకల రాజు, మధుకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కుటుంబానికి పదివేలు అందజేత

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

మండలంలోని నారాయణపూర్ గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న, నిరుపేద కుటుంబానికి చెందిన కల్లేపల్లి శంకర్ అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం ఎంపీడీవో దివ్యదర్శనరావు శంకర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అంత్యక్రియల కోసం అందజేసే పదివేల రూపాయలను మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంగ తదితరులు పాల్గొన్నారు.




## పసుల వసంతను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన పసుల రాంరెడ్డి వసంత దంపతులు మావోయిస్టు పార్టీ కార్యకలాపాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. కేంద్ర కమిటీ సూచన మేరకు మధ్యప్రదేశ్ ఛత్తీస్గఢ్ ఏరియాలో ఏరియా కమాండర్ గా విధులు నిర్వహిస్తున్న తరుణంలో అక్కడి ప్రభుత్వం మావోయిస్టులు లొంగిపోవాలని లొంగిపోయిన వారికి ఎలాంటి ప్రాణహాని తలుపెట్టమని చెప్పడంతో పసుల వసంత అక్కడి ఎస్పీ ముందు లొంగిపోయారు. ఆమెపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఎనిమిది లక్షల రివార్డును కూడా ప్రకటించింది.ఆమెకు ఎలాంటి గుర్తింపు కార్డు లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా అందాల్సిన రివార్డు అందలేకపోయింది సోమవారం వసంతను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పరామర్శించి ఆమెకు ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఎనిమిది లక్షల రివార్డును అందేలా కృషి చేస్తామన్నారు. ఆమెకు త్వరలోనే గుర్తింపు కార్డు తెలంగాణ ప్రభుత్వం ద్వారా అందజేసేలా కలెక్టర్ ఎస్పీ లతో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు. అనంతరం ఆమెను జువ్వాడి నర్సింగరావు శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నాయకులు అన్నం అనిల్, జిందం లక్ష్మీనారాయణ, ఎంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, పసుల కృష్ణ ప్రసాద్, చిట్యాల లక్ష్మీనారాయణ, జెట్టి లక్ష్మణ్, నరేష్, రాజు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పసుల వసంత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజా ప్రియదర్శిని మృతి పట్ల నివాళి



కోరుట్ల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న గిరిజా ప్రియదర్శిని అకస్మాత్తు మరణ వార్త కోరుట్ల బార్ అసోసియేషన్‌ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, న్యాయవాద సోదరులు ఘన నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలు మోనం పాటించారు. అనంతరం అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ గిరిజా ప్రియదర్శిని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జడ్జిగా విధులు నిర్వహించుచున్న కాలంలో న్యాయవాదుల పట్ల ఎంతో గౌరవభావంతో వ్యవహరించారని, వారి సేవా శైలిని మరువలేమని స్మరించుకున్నారు.వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ఊరడి నరేందర్, గాంధారి శ్రీనివాస్, మద్దుల రోజా, వంగళ శ్రీనివాస్, అల్లె రాము, ఒర్సు రాములు కుందారపు వివేక్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక రంగంలో భారత్ దే అగ్రస్థానం

## ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘ చాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్




**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**
ప్రాచీన కాలం నుండి శాస్త్ర, సాంకేతిక, వైద్య, విజ్ఞాన రంగంలో భారత్ దేశమే అగ్రగామిగా ఉండేదని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్ అన్నారు. జగిత్యాల వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ శంకర్ మాట్లాడుతూ భారత దేశంలో మేధోసంపదకు కొదవ లేదని అయితే మేధో సంపత్తిని వెలికి తీసే నాయకత్వం అవసరమని తెలిపారు. ఆర్యభట్ట, భాస్కరాచార్య, వరాహమిహిర, శుశ్రుతుడు, కణాధుడు లాంటి ప్రాచీన శాస్త్రవేత్తలు ప్రపంచానికి అవసరమైన ఎన్నో ఆవిష్కరణలు అందజేశారని తెలిపారు. ఆధునిక కాలంలో కూడా జగదీష్ చంద్రబోస్, అబ్దుల్ కలాం, నంబి నారాయణన్ లాంటి వారు మన వైజ్ఞానిక, శాస్త్ర, సాంకేతిక రంగాలను బలోపేతం చేశారని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోని 21 అగ్రశ్రేణి కంపెనీలకు సీఈవోలుగా భారతీయులే ఉన్నారని తెలిపారు. స్వదేశంలో మన మేధావులకు సరైన ప్రోత్సాహం లభించకపోవడంతో భారతీయుల మేధో సంపదను ఇతర దేశాలవారు ఉపయోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిసరాలను, ప్రకృతిని నిశితంగా పరిశీలించడం ద్వారా, కొత్త విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస ద్వారా మేధో సంపద వికసిస్తుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో కంప్యూటర్ విద్య తెలియని వారిని ఎన్ని డిగ్రీలు ఉన్నా నిరక్షరాస్యులు గానే పరిగణిస్తారన్నారు. రోజురోజుకు శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు కంప్యూటర్ విద్యను అభ్యసించాలని సూచించారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 35 రోజుల పాటు నిర్వహించే ఉచిత కంప్యూటర్ శిక్షణలో 125 మంది విద్యార్థిని విద్యార్థులు శిక్షణ పొందనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త కోటగిరి అరవింద్ హాజరుకాగా వాల్మీకి ఆవాసం అధ్యక్షులు జడిగే పురుషోత్తం, కార్యదర్శి నందెల్లి మదన్ మోహన్ రావు, కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, కంప్యూటర్ శిక్షణ ఇన్చార్జ్ బెక్కం మల్లేశం బొమ్మెర సత్యనారాయణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటా

### - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్ ప్రభాత్ వార్త :**



సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటానని,వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన వయో వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన అంశాల గోడ పోస్టర్లను,కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ సేవలను గుర్తించి గత కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషాతో మాట్లాడి ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఉన్న శిథిలావస్థకు చేరిన ఒక గదిని మంజూరు చేయించి నిధులు మంజూరు చేయించానన్నారు.జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ కేసులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ను ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితర సంఘ ప్రతినిధులను అభినందించారు..అనంతరం సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ కు ప్రత్యేకముగా ప్రభుత్వ శాఖ ఏర్పాటు చేయించాలని,తల్లిదండ్రులు,వృద్ధుల సంరక్షణ చట్టంలో 2019 లో కేంద్రం చేసిన సవరణలను పార్లమెంట్ లో ఆమోదించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని తదితర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని ఎమ్మెల్యే కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,నాయకులు దిండిగాల విఠల్,వెల్ముల ప్రభాకర్ రావు, ఎం.డి.యాకూబ్,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ,మాజీ కౌన్సిలర్లు పంబాల రాం కుమార్ క్యాదాసు నవీన్,కూసరి అనిల్ కుమార్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో స్వల్ప భూకంపం

**ధర్మపురి,ప్రభాతవార్త:**
ధర్మపురిలో సోమవారం సాయంత్రం స్వల్ప భూకంపం ఏర్పడడంతో సెకండ్ పాటు భూమి స్వల్పంగా కనిపించింది. సాయంత్రం 6.46 గం.లకు ధర్మపురిలోని కొన్ని వీధుల్లో భూమి కొద్దిగా కంపించడంతో స్థానికులు ఆందోళనతో కొందరు ఇండ్లలో నుండి బయటికి పరుగులు తీశారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

### అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డిలతో కలసి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 60 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు జివాకర్ రెడ్డి,శ్రీనివాస్ కలెక్టరేట్ ఏ.ఓ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## వృద్ధులను వేధిస్తే చట్టపర చర్యలు.

### ఎస్పీ ఆశోక్ కుమార్.

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



వయోవృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఆశోక్ కుమార్ అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆశోక్ కుమార్ ను కలిసి ప్రతి సోమవారం కార్యాలయంలో ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరిస్తున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు.అనంతరం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం 2007,రూల్స్ 2011 లోని అంశాల గోడ స్టిక్కర్లను ఎస్పీ ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ ను సంరక్షణ చేయకుండా వేధింపులకు గురిచేసే వారిపై పోలీసు శాఖ పరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ సిటీజేన్స్ రక్షణకు మరింత ప్రాధాన్యత నిస్తామన్నారు.జిల్లాలో వయో వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న,ప్రజల అవగాహన కు వృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 అంశాల గోడ స్టిక్కర్లను అన్ని గ్రామ పంచాయితీల్లో,ప్రభుత్వ కార్యాలయాల్లో,పబ్లిక్ స్థలాల్లో అంటించి అవగాహనకు తోడ్పాటు అందిస్తున్న సీనియర్ సిటీజేన్స్ జిల్లా ,డివిజన్ ,మండల ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్, కోశాధికారి వి.ప్రకాష్ రావు,ప్రతినిధులు దిండిగాల విఠల్,వెల్ముల ప్రభాకర్ రావు,గంగం జలజ,తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణకు సాంస్కృతిక కళాజాత

**జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :**



జగిత్యాల మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో మాదకద్రవ్యాల నివారణకు సోమవారం సాంస్కృతిక కళాజాత నిర్వహించారు . ఈ సంధర్భంగా భూభారతి,పరిసరాలు పరిశుభ్రత ,నీటి వినియోగం , మొక్కల సంరక్షణ, రోడ్డు భద్రత నిబంధనలు ,మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు , ఆరు గ్యారంటీలు పైన సాంస్కృతిక కళాకారులు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో కళాకారులు పరశురాం ,మహిపాల్, రాజేందర్ ప్రవీణ్,పోచయ్య ,అశోక్, ప్రకాష్, సురేష్, రమ్య,రాజేశ్వరీ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి ,సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త**
జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామంలో వీర బ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా పూజలలో పాల్గొని వీర బ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి గారు వారి వెంట మాజీ సర్పంచ్ జున్ను రాజేందర్ మాజీ సర్పంచ్ గంగారెడ్డి పడాల నరేష్ తదితర నాయకులు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



# ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:





నియోజకవర్గ ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా వేసవికాలంలో చూడాలని అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సూచించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామ శివారులో ఉన్న మిషన్ భగీరథ వాటర్ గ్రేడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు ఎంత కెపాసిటీ గల నీరు వస్తుంది ఫిల్టర్ అయిన తర్వాత ఎంత బయటకు వెళ్తుంది అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతు వేసవి కాల దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రానివ్వద్దని అందుకు తగిన చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు ఆయన సూచించారు. నియోజవర్గ ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. పట్టణాల్లో భూగర్భ జలాలు అడుగంటుకుపోయాయని. ఈ సమయంలో మిషన్ భగీరథ నీరు ప్రజలకు అత్యంత అవసరమని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఇంటికి నల్ల ద్వారా మంచినీటిని అందించాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథులు పనిచేస్తున్న పంపు ఆపరేటర్లకు గత మూడు నెలల జీతాలు రాకపోవడంతో ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని పంప్ ఆపరేటర్లు అందజేశారు. దీంతో వెంటనే ఏజీఎం సందీప్ తో మాట్లాడి వెంటనే జీతాలు అందించాలని కోరగా వారం రోజులలో జీతాలు చెల్లిస్తామని సందీప్ ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం డబ్బా బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్యేను సాల్వాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, డబ్బా మాజీ సర్పంచ్ లు పుప్పాల నర్సయ్య, కంటం రమేష్, నాయకులు గుంటి దేవయ్య, జెడి సుమన్, కోటి అరుణ్, దుద్దుల మైపాల్, వాటర్ గ్రేడ్ ఏఇ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయం జరిగేలా అధికారులు పనిచేయాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడటంతో పాటు, ప్రజలకు న్యాయం జరిగేలా అధికారులు విధులు నిర్వహించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెటుపల్లి మండల స్థాయి అధికారులతో పట్టణంలోని మండల సమావేశమందిరంలో సోమవారం ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..వేసవి కాలం దృష్ట్యా మండలంలో చాలా గ్రామాలకు భగీరథ నీళ్ల అందడం లేవని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్నారని, మండలంలోని ప్రజలకు భగీరథ నీళ్ల సరిగా రావడంలేదని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి త్వరితగతిన ప్రతి ఒక్క గ్రామానికి నీళ్ల అందించాలని మిషన్ భగీరథ అధికారులకు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలని, నిజమైన లబ్ధిదా రులకు ఇందిరమ్మ ఇల్లు అందేలా అధికారులు నిజాయితీగా పనిచేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లిస్టులను గ్రామ పంచాయతీలలో ప్రచురించాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు అందించారు. గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత పట్ల అలసత్వం వహిస్తున్నారని, మెజారిటీ గ్రామాల్లో శానిటైజేషన్ జరగడంలేదని, గ్రామాల్లో నిర్వ హించే శుభ్రత కార్యక్రమంలో పాల్గొనడానికి నేను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అధికారులు వారి ఉద్యోగానికి సరియైన న్యాయం చేయాలని, పల్లె ప్రకృతి వనాలను కాపాడాలని, చెట్లకు వేసవికాలంలో సరైన నీరు అందించక చంపేస్తున్నారని, ఇకనైనా పల్లె ప్రకృతి వనంలోని చెట్లకు నీరు అందించి వాటిని కాపాడాలని కార్యదర్శులకు సూచించారు. ఈసమీక్ష సమా వేశంలో ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, నీటి పారుదల శాఖ డీఈ ఆనంద్, పంచాయతీ రాజ్ డి.ఈ రమణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తుంది

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు. పట్టణ అనుబంధ గ్రామమైన వెంకట్రావుపేట ధాన్యం కొనుగోలు కేంద్రన్ని కృష్ణారావు సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ధాన్యం కు మద్దతు ధరతో పాటు, సన్న వడ్లకు రూ. 500 బోనస్ కూడా ఇస్తూ కొనుగోలు చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, జెట్టి లక్ష్మన్, ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎల్లల వెంకటరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొమ్మిరెడ్డి తిరుపతి, విండో డైరెక్టర్ గాజా రాజిరెడ్డి, జీవన్ రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష సరిగ్గా రాయలేదన్న మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్య

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చల్గల్ గ్రామానికి చెందిన జంగ పూజ తండ్రి రాజేశం 20 సంవత్సరాలు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది 2023 వ సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత నీట్ పరీక్ష రాయగ ర్యాంకు రాకపోవడంతో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొనీ ఆదివారం రోజున జరిగిన నీట్ ఎగ్జామ్ హాజరు కాగా నీట్ కి లో తక్కువ ర్యాంకు వస్తున్నట్లు చూసుకున్న పూజ సరిగ్గా రాయలేదని మనస్థాపం చెంది సోమవారం ఉదయం సుమారు 09:50 గంటా సమయంలో తన ఇంట్లోని బెడ్ రూము లో ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయిందని తన తల్లి జంగ జ్యోతి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## మాజీ సర్పంచ్‌ను సత్కరించిన గౌడ యూత్ సభ్యులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామం లో గౌడ్స్ యూత్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బుర్ర సత్యనారాయణ చేసిన సేవలకు గాను యూత్ సభ్యులు ఘనంగా సత్కారిచారు ఇట్టి కార్యాక్రమ్ లో యూత్ సభ్యులు నేరెళ్ల గంగాధర్ బుర్ర సతన్న బుర్ర నరేష్ నేరెళ్ల శ్రీనివాస్ బుర్ర గంగాధర్ పవన్ రంజిత్ లు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ సోమవారం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మండలానికి చెందిన 34 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 34,03,944/విలువగల చెక్కులను అందజేశారు. వాటితో పాటు ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 4,36,000/ విలువగల 12 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, డబ్బా మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, కంటం రమేష్, జెడి సుమన్, సుంకరి రాజేష్, సింగిల్ విండో చైర్మన్ బద్దం గోపి, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణారావు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల్ వెంకట్రావుపేట్ గ్రామంలో ఎండి రంజన్ సోమవారం రోజున తల్లి గత రెండు రోజుల క్రితం హార్ట్ స్ట్రోక్ తో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టిపిసిసి సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు , కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి , యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోతు శేఖర్, ఏఎంసి డైరెక్టర్ జమాలుద్దీన్, కంచె రాజు, మిట్టపల్లి జలపతి రెడ్డి, కోటగిరి ఆనంద్, సంజీవ్, నానం రాకేష్, బి రాజేందర్, ఎండి రఫీ, అకీస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు భారతీయ జనతా పార్టీ వినతి పత్రం

థలాపూర్ ప్రభాతవార్త:



భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను, భారతదేశం నుండి బహిష్కరించెందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని .భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కథలాపూర్ తహసిల్దార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు, బద్రి సత్యం, బండ అంజయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్, నరెడ్ల రవి, మహేష్, మల్యాల శ్రీనివాస్, దండిక లింగం, కాసోజి ప్రతాప్, తెడ్డు అజయ్ మహేష్, మల్యాల శ్రీకర్, ప్రమోద్, రాజేష్, శివ, సంతారం, కంటే రాజం శ్రీకాంత్, వెంకటేష్, వినయ్ పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారానే ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరగాలి

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**

గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలనీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేర నర్సయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శశికళకు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ముందు ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిరుపేదలైన అర్హులకు మాత్రమే అందించాలనివిజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ఇప్పటికే చోటా మోటా నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అమాయకుల వద్ద డబ్బులు వసూలు



చేస్తున్నట్లు ఆరోపించారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో పూర్తి స్థాయిలో విచారణ చేయకుండా నిరుపేదలను వదిలేసి ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని విమర్శించారు. ఇల్లు పూర్తిగా లేని నిరుపేదలకు కనీసం అర్హత జాబితాలో పేర్లు కూడా రావడం లేదని అన్నారు. గుంట భూమి కూడా లేని పేదలను అర్హత జాబితాలో పేర్లు లేవని, ఎకరాల వ్యవసాయ భూములు ఉన్న వారి పేర్లు మాత్రం అర్హత జాబితాలో ఉన్నాయన్నారు. పేరుకు మాత్రమే అధికారులు తూతూ మంత్రంగా గ్రామాల్లో విచారణ జరుపుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం వల్ల రాజకీయ రంగు పులుము కుంటుందని,కావున గ్రామ సభల ద్వారా మాత్రమే నిజమైన నిరుపేదలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామసభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జీవనజ్యోతి భీమా యోజన చెక్కు పంపిణీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గమ్ములోపేట మండలం దమ్మన పేట గ్రామానికి చెందిన మంగరాజు రెడ్డి కుటుంబ సభ్యులకు సోమవారము రూ. రెండు లక్షల ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన చెక్కు అందజేశారు. మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన రాజిరెడ్డి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన బరిగెల బాలకిషన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బిఆర్ ఎస్ సభ్యత్వ ఇన్సూరెన్స్ కింద రూ. రెండు లక్షల చెక్కును కేడీసీసీబీ చైర్మన్ వారి కుటుంబీకులకు అందించారు. కార్యక్రమంలో సహకార బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, కొత్తపల్లి



సింగిల్ విండో అధ్యక్షుడు భూపతి సురేందర్, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రామాంజనేయ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజ్వీర్, మాజీ సర్పంచ్ మోతే రాజిరెడ్డి, బిఆర్ ఎస్ నాయకులు వెంకట స్వామి గౌడ్, వెంకట్ యాదవ్, గంధ్యాడపు రాజు లతోపాటు పలువురు నాయకులు సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే లో 32 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ తెలిపారు . జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 32 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా



సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## సీఎస్ ను కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె.రామకృష్ణారావును మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రామకృష్ణారావుకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారావు అందించిన సేవలు అమోఘమని, 14 పర్యాయాలు రాష్ట్ర బడ్జెట్ రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు. అంతే కాకుండా అటు బీఆర్ఎస్ పాలనలోను, ఇటు కాంగ్రెస్ పాలనలోను బడ్జెట్ రూపొందించి అరుదైన ఘనత సాధించారని సీఎస్ రామకృష్ణారావును ప్రశంసలతో ముంచెత్తారు.

## జిల్లా వ్యాప్తంగా కంపించిన భూమి ఆందోళనకు గురైన ప్రజలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా భూకంపం సంబవించింది. సోమవారం సాయంత్రం భూమి కంపిచడంతో ప్రజలు ఆందోళన కు గురయ్యారు. ఒక్కసారిగా భూమి కొన్ని సెకండ్లు కంపించడంతో జిల్లా ప్రజలు బయపడిపోయారు. జిల్లా కేంద్రం సిరిసిల్ల తో పాటు వేములవాడ అన్ని గ్రామాలల్లో భూ ప్రకంపణలు రావడంతో ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వేములవాడ ఆలయ రోడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన సర్వే చేసి తొరగ అందించాలని, విధుల్లో అలసత్వం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఇప్పటి వరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు, మిగిలినవి వీలైనంత త్వరగా అందిస్తామని అధికారులు తెలిపారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని వారంలో మొత్తం భూ సేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందచేస్తామని అన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధ భాయి, ఈ ఈ ఆర్ అండ్ బి రమణయ్య, వేములవాడ మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## వ్యక్తి మృతి దహనం సంస్కారాలకు కుల సంఘ సభ్యుల చందాలు

**వీర్నపల్లి ప్రభాత వార్త:**

వీర్నపల్లి మండల కేంద్రం శాంతి నగర్ కాలానికి చెందిన కముటం రవి 55 సం లు లివర్,కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతు ఆదివారం రోజు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏడాది క్రితం నుంచీ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు పలు హాస్పిటల్ ల లో అప్పులు తీసుకుని వచ్చి చూపించిన ఫలితం ప్రాణం దక్కలేదని తెలిపారు. దహన సంస్కారాలు చేయడానికి డబ్బులు లేకపోతే కుల సంఘ సభ్యులు చందాలు వేసుకుని దహన సంస్కారాలు నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వాం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు మృతుడు రవికి భార్య గంగమ్మ, కొడుకు సత్తిష్ ఉన్నారు.

## ఉపాధి హామీ పనుల సామజిక తనిఖీ



**వీర్ణపల్లి ప్రభాత వార్త:**

మండలంలో 202425 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సామాజిక తనిఖీ నిర్వహించడానికి సామాజిక తనిఖీ బృందం వారు మండలనికి తేదీ 03.05.2025 రోజున రావడం జరిగినది. మండలంలో 202425 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఖర్చు 7 కోట్ల 6 లక్షల ఇందులో కూలీల ఖర్చు 4 కోట్ల 37 లక్షలు, సామాగ్రి ఖర్చు 2 కోట్ల 69 లక్షలు ( సి.సి రోడ్లు, మొరం రోడ్లు మొదలైన పనులు) చేయడం జరిగిందని వీటికి సంబంధించిన రికార్డులు వారికి ఇవ్వడం జరిగినది. మంగళ వారం నుండి గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించి గ్రామ సభలు నిర్వహించి మండల కేంద్రంలో జరిగే ప్రజా వేదికలో నివేదిక గ్రామీణాభివృద్ధి అధికారికి సమర్పించడం జరుగుతుందాని తెలియజేశారు

## ఆదర్శ రెడ్డి సంఘం అధ్యక్షునిగా రవీందర్ రెడ్డి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మ్తండలములోని వల్లంపట్ల ఆదర్శ రెడ్డి సంఘం అధ్యక్షులు గా అనుపట్ల రవీందర్ రెడ్డి సోమవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా కట్ట శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా చల్ల ప్రతాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తడకమడ్ల రాజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఆళ్ల జగపతి రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఒంటెల వినయ్, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, మండల అడ్ హాక్ కమిటి సభ్యులుగా మందాటి కరుణాకర్ రెడ్డి లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు మాట్లాడుతూ రెడ్డి సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రజావాణిలో I67 దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**





ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుంచి 167 దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. ప్రజావాణిలో డీఆర్డీ ఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను విజయవంతం చేద్దాం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర గోడ పత్రిక ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన టువంటి హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర హుస్నాబాద్ నియోజకవర్గంలోని గత కొన్ని రోజులుగా భీమదేవరపల్లి, సైదాపూర్ మండలాలలో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను విజయవంతం చేసుకుని చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం కోసం ఒక మహోత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నాయకులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా మన చిగురుమామిడి లోని అన్ని గ్రామాలలో ఉన్న మహిళలు, ప్రజా ప్రతినిధులు పార్టీలకు అతీతంగా పాల్గొని ఈ డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ డ్రగ్స్ తీసుకోవడం వల్ల విద్యార్థులు యువతి,యువకులు శారీరకంగా, మానసికంగా ,సామాజికంగా నష్టపోతూ తల్లిదండ్రుల కష్టాలను గుర్తించకుండా చిన్నతనంలోనే ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ తో పాటు ఆన్లైన్ బెట్టింగ్స్, లోన్ యాప్స్ తదితర అంశాలను వివరించుటకు గ్రామంలోకి వస్తున్నటువంటి జేఏసీ నాయకులు, మహిళా సంఘాల తో పాల్గొని చిగురుమామిడి మండలాన్ని డ్రగ్స్ నిర్మూలన మండలం గా చేయాలని తెలంగాణ రాష్ట్రములోనే ఆదర్శ మండలంగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, గీకురు రవీందర్, సిపిఐ నాయకురాలు గూడెం లక్ష్మీ ,అంజయ్య బిఆర్ఎస్ నాయకులు, జేఏసీ నాయకులు చెప్యాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి ,కోడూరు శ్రీదేవి, వేముల జగదీష్, సత్యనారాయణ రెడ్డి ,చిటుమల్ల రవీందర్, ఏపిఎమ్ సంపత్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సంపత్ ,సత్యనారాయణ వెంకటమల్లు, వెంకటేశ్వర్లు మండల సమాఖ్య నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ విత్ బ్యాంకుపై అవగాహన సదస్సు

**పంట డబ్బు చేతికి వచ్చే సమయం ఓటీపీ తో జాగ్రత్త: ఇంచార్జ్ ఎస్ ఐ.స్వాతిరాజీవ్**

**యువ వికాసం సిబిల్ స్కోర్ ఓ టీ పి తో జాగ్రత: ఎస్బీఐ బ్యాంకు మేనేజర్. వంశీధర్**

గంగాధర.. ప్రభాతవార్త:

గంగాధర మండల కేంద్రంలో ఇన్చార్జి ఎస్ఐ.స్వాతి ఆధ్వర్యంలో "పోలీస్ విత్ బ్యాంక్" అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు, బ్యాంక్ ఖాతాదారులకు, పంట చేతికి వచ్చే సమయంలో ఓ టీ పి చెప్తే మీ ఖాతా లో పంట డబ్బులు వేస్తం అని చెప్పి సైబర్ నేరగాళ్లు ఓ టీ పి ల పేరుతో ఖాతా డబ్బులు మాయం చేస్తారు.అని ఇన్చార్జి ఎస్ఐ స్వాతి వివరించారు. కావున రైతులు సైబర్ నేరాల పట్ల జాగ్రత్త గా ఉండలని ఆమె ఖాతాదారులకు సూచించారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ వంశీధర్ మాట్లాడుతూ...ప్రస్తుత ప్రభుత్వ పథకం రాజీవ్ యువ వికాసం... గురించి సిబిల్ స్కోర్ ఎంక్వైరీ అని సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి ఓ టీ పి అడిగితే చెప్పవద్దు అని అన్నారు. సిబిల్ స్కోర్ ఎంక్వైరీ లో ఓ టీ పి తో సంబంధం లేదు.. ఆధార్ నంబర్ తో మాత్రమే సిబిల్ స్కోర్ పరిశీలిస్తారు అని ఆయన ఖాతా దారులకు వివరించారు.బ్యాంక్ ఖాతాదారులు సైబర్ నేరగాళ్ల కి ఎటువంటి ఓ టీ పి లు చెప్పవద్దు అని



పోలీస్ సిబ్బంది మరియు బ్యాంక్ సిబ్బంది సూచించారు.అనంతరం బ్యాంక్ సిబ్బంది అనుషా, దీపిక, మాట్లాడుతూ... ఖాతాదారులు సైబర్ నేరగాళ్ల కు ఎటువంటి ఓ టీ పి లు చెప్పవద్దు ఒక ఓ టీ పి తో ఖాతా చేస్తారు అని వారు రైతులకు , ఖాతాదారులకు వివరించారు. అనంతరం పోలీస్ సిబ్బంది...సైబర్ నేరాల పట్ల జాగ్రత్త ఉండలని ఖాతాదారులకు సూచించారు.

## గోదావరిఖని ప్రభుత్వ లైబ్రరీకి రూ.50వేల విలువజేసే పుస్తకాల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని ప్రభుత్వ 2లైబ్రరీలో గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం 50వేల రూపాయల విలువజేసే పుస్తకాలను జీనియస్ పబ్లికేషన్స్ అధినేత రఘు దేపాక సోమవారం అందజేశారు. వారి కుమారుడు, కూతురు అన్నప్రాసన సందర్భంగా పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షి ంచారు. సీనియర్ పాఠకుడు, సామాజిక వేత్త గడ్డం మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుఖేష్ గౌడ్, నదీమ్, విష్ణు, ధన్ సింగ్ రాథోడ్, ఈర్ల రమేష్ తదితరులున్నారు.

## పెద్దపల్లి మండలంలో స్వల్ప భూకంపం

**రిక్టార్ స్కేల్‌పై 3.8గా నమోదు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలంలో సోమవారం సాయంత్రం 6.50 నిమిషాల సమయంలో స్వల్ప భూకంపం సంభవించింది. పెద్దపల్లి పట్టణంలోని టీచర్స్ కాలనీ, శాంతి నగర్, అప్పన్నపేట, రాగినేడు గ్రామాల్లో భూమి కంపించింది. ఐదు నుంచి పది సెకండ్ల వ్యవధిలో రెండు సార్లు భూమి కంపించగా జనం ఇంటి నుంచి బయటకు పరుగులు తీశారు. ఒక్కసారిగా భూమి కంపించడంతో అసలు ఏం జరిగిందోనని జనం భయాందోళనకు గురయ్యారు. కాగా పలువురి ఇండ్లలో వంట పాత్రలు, కూలర్లు, కుర్చీలు అటు ఇటు జరిగినట్లుగా పలువురు పేర్కొన్నారు.

## నర్సాపూర్‌లో జిల్లా పంచాయతీ అధికారి పర్యటన

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం నర్సా పూర్ గ్రామంలో సోమవారం పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి శ్రీ వీర బుచ్చయ్య పర్యటించారు గ్రామపంచాయతీ పరిధిలోని ఘన ద్రవ్య వ్యర్థ నిర్వహణ కేంద్రం పనితీరును పరిశీలించారు తడి పొడి చెత్త పై ప్రత్యేక అవగాహన పెంచుకోవాలని కార్యదర్శి లలితను ఆదేశించారు గ్రామంలో చెత్తాచెదారం లేకుండా ప్రతిరోజు సిబ్బందితో క్లీన్ చేయించాలన్నారు మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు గ్రామపంచాయతీ రికార్డులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు నర్స రీలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీరు పట్టాలని రోడ్ల వెంబడి ఉన్న చెట్లను ఎండిపోకుండా చూడాలని సూచించారు వీరి వెంట పంచాయతీ అధికారి కిరణ్ మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్ సంధ్య ఉన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటూ వినతి

మేడిపల్లి, ప్రభాతవార్త :



హైదరాబాదులో ఉన్న పాకిస్తాన్ వారిని దేశం నుంచి పంపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవా లని కోరుతూ బిజెపి ఆధ్వ ర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయ కులు కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ క్యాథం దశరథ్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ కాటిపల్లి జగన్ రెడ్డి, మామిడి ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి ఎస్ ఎన్ రెడ్డి, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నడి జలపతి రెడ్డి మాజీ సర్పంచ్ చిట్యాల సురేష్, కొప్పెర లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల రాజు, భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షులు గోస్కి మధు, మండల అధికార ప్రతినిధి దాసరి రఘు, భారతీయ జనతా పార్టీ నాయకులు హనుమండ్లు, రఘు, మధు, రమేష్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మండల మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి**

మానకొండూర్ ప్రభాతవార్త :



మండల పరిధిలోని రంగంపేట ,వేగురుపల్లి గ్రామాలలో సోమవారం మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా వేయడం జరుగుతుందని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డా .అరవింద్ రెడ్డి,డా .సుష్మిత , ఇబ్బంది రఫుల్ల విజయలక్ష్మి మ్,మమత,సంధ్యా రాణి,కిరణ్ ,అనిత ,కనకయ్య ,పోచయ్య,రాజయ్య ,కొమురమ్మ ,మల్లయ్య ,వెంకటయ్య ,మరియ, రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వేగురుపల్లిలో ఎంపీ నిధుల ద్వారా బోర్ పంపు మంజూరు

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని వేగురుపల్లి గ్రామంలో ప్రజలు తాగునీటి సమస్య పరిష్కారం కోసం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రత్యేక నిధులు మంజూరు చేసి గ్రామంలో నూతనంగా బోర్ పంపును వేయడం జరిగిందని మండల బిజెపి ఉపాధ్యక్షుడు పోచంపల్లి శ్రీనివాస్ సోమవారం తెలిపారు. త్రాగునీటి కోసం బండి సంజయ్ కుమార్ నిధులు మంజూరు చేసినందుకు బిజెపి నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా బిజెపి సీనియర్ నాయకుడు వెంకటరాజు రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్. నాయకులు ముద్దసాని భాస్కర్ రెడ్డి, పోచంపల్లి రాజు, కనుకుంట్ల కొండయ్య,బండారి రంగయ్య, కనుకుంట్ల రాజేష్, కనుకుంట్ల చేతన్, రాపాక శ్రీధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మిలీనియం యూత్ ఆర్థిక సాయం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన అప్పాల ఐలయ్య కుటుంబాన్ని మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ యూత్ సభ్యులు పరామర్శించి ఆదివారం రోజున వారి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఇట్టి కార్యక్రమంలో మిలీనియం జనరల్ సెక్రటరీ చిప్ప తిరుపతి, ఉపాధ్యక్షుడు పరుపాటి మహిపాల్ రెడ్డి , కోశాధికారి లంకసిరి శ్రీనివాస్, సభ్యులు గంద్రతి రాజు, బాషబత్తిని శ్రీనివాస్ , నూకల వెంకటేశ్వర్లు , కటుకోజ్వల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు, వినతులు అందాయి. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయితో కలిసి కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిం చాలన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశిం చారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 348 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ



వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## రేణికుంట వైకుంఠధామానికి దారి చూపండి

జిల్లా కలెక్టర్ వినతినిసమర్పించిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎలుక ఆంజనేయులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో గత ప్రభుత్వం 12 లక్షల రూపాయల నిధులతో సర్వేనెంబర్ 35 లో వైకుంఠధామం పూర్తిగా నిర్మాణమైనకూడా దారి లేక వాడుకలోకి రాలేదు కాబట్టి వెంటనే వైకుంఠదామనికి దారితో సహా బిల్లులు తీసుకున్న కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకొని, రేణికుంట గ్రామస్తులకు, రాబోయే వర్షాకాలంలో ఇబ్బందులు ఏర్పడుతాయి కాబట్టి ముందుగానే అధికారులు స్పందించాలని, వైకుంఠధామానికి దారి ఇచ్చి వాడుకలోకి తీసుకురావాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ !!మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎలుక ఆంజనేయులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి అధికారులు వైకుంఠధామానికి బిల్లులు చెల్లింపులో దారితో సహా పూర్తి అయినట్టుగా చెల్లింపులు చేసినందున వెంటనే దారిని చూపించి వైకుంఠధామాన్ని వాడుకలోకి తీసుకురావాలని, కోరగా వెంటనే జిల్లా కలెక్టర్ గారు స్పందిస్తూ డి.పి.ఓ మోకాపై ఎంక్వయిరీ చేసి సమస్యను పరిష్కరించాలని వైకుంటధామనికి దారిని ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారనిఎలుక ఆంజనేయులు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అన్నారు.

# ప్లాస్టిక్ షాపులపై నగరపాలక సంస్థ సమరం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ బృంధం వివిధ వ్యాపార షాపులపై ధాడులు చేసింది. కరీంనగర్ నగరంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ ను నివారించేందుకు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ ఆద్వర్యంలో ఎన్ ఫోర్స్ మెంట్ బృందాలు రంగంలోకి దిగాయి. నగరంలోని టవర్ సర్కిల్ లో పలు వ్యాపార దుకాణాల పై దాడి చేసి... తనిఖీలు చేశారు. ప్రధానంగా 6 షాపులలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లబ్యం అవడంతో దాదాపు 100 కి. ల ప్లాస్టిక్ వస్తువులను సీజ్ చేసి స్వాదీనం చేస్తున్నారు. మొత్తం ఆరు దికాణాలకు ప్లాస్టిక్ కును వాడినందుకు నగరపాలక సంస్థ నియమ నిబంధనల ప్రకారం జరిమాన విధించారు. మెత్తం 24000 రూ. జరిమాన విధించి... నగరపాలక సంస్థ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ మాట్లాడుతూ నగరపాలక సంస్థ కమీషనర్ ఆదేశాల ప్రకారం ప్రతి రోజు ప్లాస్టిక్ నివారణ పై వ్యాపార దుకాణాల్లో ఎన్ ఫోర్స్ మెంట్ దాడులు చేస్తామని తెలిపారు. నగర వ్యాప్తంగా ఎన్ ఫోర్స్ మెంట్ బృంధం ప్రత్యేక తనిఖీలు చేపట్టి ప్లాస్టిక్ వాడిన షాపులకు లభ్యమైన ప్లాస్టిక్ ను బట్టి జరిమాన విధిస్తామని తెలిపారు. దుకాణా దారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను అమ్మకాలు చేయకూడదని తెలిపారు. ప్లాస్టిక్ ద్వారా మానవ మనుగడకు చాలా ప్రమాదకరం




అన్నారు. 50 మైక్రాన్స్ కంటే తక్కువ ఉన్న ప్రతి ప్లాస్టిక్ వస్తువు చాలా విషపూరిత మైందన్నారు. కరీంనగర్ నగరాన్ని ఫ్రీ ప్లాస్టిక్ నగరంగా మార్చాలంటే ఎవ్వరు ప్లాస్టిక్ ను వాడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఎస్సైలు వెంకన్న, శ్రీనివాస్, నర్వోత్తమ్, శ్రీధర్, డీఆర్ఎప్ మల్లేషం, మెప్మా సీవో తిరుపతి, జవానులు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**నేలరాలిన మామిడి తోటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకుల బృందం**

చిగురుమామిడి, ప్రభాత వార్త:



అకాల వర్షాలకు మామిడి తోటల కాయలు నేలరాలి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తూకం వేసి వెంటనే తరలించాలని, బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం, గునుకులపల్లి, గాగిరెడ్డి పల్లె తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మామిడి తోటలను, తడిసిన వరి ధాన్యాన్ని, మొక్కజొన్న పంటలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పరిశీలించి బాధిత రైతులకు ధైర్యం చెప్పారు. పంట చేతికి వచ్చే సమయంలో మామిడి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని పార్టీ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గాలివాన బీభత్సవం సృష్టించిందని దీంతో పలు గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలు సైతం విరిగిపోయయని, ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. ముదిమణిక్యం గ్రామంలో జక్కుల రవి, జక్కుల మహేష్ లకు చెందిన దాదాపు 10ఎకరాల మామిడి తోటలో కాయలు గాలివానకు పూర్తిగా నేలరాలాయి. గాగిరెడ్డిపల్లి గ్రామంలో మాజీఉపసర్పంచ్ అన్నాడి నరసింహారెడ్డికి చెందిన దాదాపు 150 చెట్ల మామిడికాయలు పూర్తిగా నేల రాలాయి. దేవనూరి సదానందం, అనిల్ కుమార్ ల మామిడి తోటలోని కాయలు గాలివానకు రాలిపోయాయి. గునుకుల పల్లి గ్రామానికి చెందిన కరివేద కిషన్ రెడ్డి మూడు ఎకరాల మామిడి తోట, కూన రామస్వామి, ఉప్పుల భూపతిరెడ్డిల తోటలోని కాయలు నేలమట్టమయ్యాయి. బాధిత రైతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మామిడి అంజయ్యలు పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నష్టపోయిన మామిడి రైతులకు ఎకరానికి 50వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి తరలించాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, తాజా మాజీ సర్పంచులు జక్కుల రవీందర్, సన్నీల్ల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ లు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, అన్నాడి నరసింహారెడ్డి, గ్రామ శాఖల అధ్యక్షులు బోయిని రమేష్, కల్వాల సంపత్ రెడ్డి, చెప్యాల నారాయణరెడ్డి, బండి అంజిరెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె.రామకృష్ణారావును మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రామకృష్ణారావుకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారావు అందించిన సేవలు అమోఘమని, 14 పర్యాయాలు రాష్ట్ర బడ్జెట్ రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు. అంతే కాకుండా అటు బీఆర్ఎస్ పాలనలోను, ఇటు కాంగ్రెస్ పాలనలోను బడ్జెట్ రూపొందించి అరుదైన ఘనత సాధించారని ఆయన కొత్త సీఎస్ రామకృష్ణారావును ప్రశంసలతో ముంచెత్తారు.

## ఘనంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను, కరీంనగర్ లో సోమవారం ఘనంగా పండుగ వాతావరణంలో కాంగ్రెస్ శ్రేణులు జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ చౌరస్తా, మార్కెట్ రోడ్ వెంకటేశ్వర టెంపుల్ వద్ద కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. హౌజింగ్ బోర్డ్ కాలనీ అనాథ ఆశ్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ ఇంఛార్జి వాడె వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుడా చ్యైర్మన్ కోమటిరెడ్డికి పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఉగ్రవాదాన్ని అంతం చేయాలి

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దేశానికి పొంచి ఉన్న ముప్పు ఉగ్రవాదమని ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశం ముందున్న ప్రధాన సమస్య ఉగ్రవాదమని పహెల్గం లో పర్యాటకుల పై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడినీ రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా భారత ప్రజలు ఖండించడమే కాకుండ భారత దేశం చర్యలను సమర్థించేందుకు సంసిద్ధంగా ఉండడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాజకీయ పార్టీలు అన్ని కూడా భారత్ ప్రభుత్వం చేపట్టే ఏ చర్యలను చేపట్టిన అండగా నిలిచారు అన్నారు పాకిస్తాన్ దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీయడం తో పాటు ఉగ్రవాదాన్ని అనచివేయడం భారత ప్రదాన లక్ష్యం కావాలి అన్నారు. కార్యక్రమంలో బండ శంకర్, గాజంగి నందయ్య, కళ్లేపల్లి దుర్గయ్య, జున్ను రాజేందర్, చందా రాధాకిషన్, ధరా రమేష్ బాబు, గాజుల రాజేందర్ గుగ్గిళ్ల హరీష్, మొగిలి, కచ్చు హరీష్, శీలం సురేందర్, బీరం రాజేష్, గుండా మధు, స్వామిరెడ్డి , మహిపాల్, అరవింద్, మధు, గిరిధర్ నాంచారి రాజు బండారి మధు , అభి , అసాది హరీష్ , వసంత రావు , మహేష్ పాల్గొన్నారు.



## పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించాలని తహశీల్దార్ కి వినతి

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించాలని తహశీల్దార్ నారాయణ రెడ్డి కి



వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొంగోని అశోక్ గౌడ్, రాజూరి కిరణ్, గంగిపెల్లి స్వామి కుమార్, బూత్ అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, బోగోజి గంగాధర్ చారి, మెరుపుల గంగాధర్ గౌడ్, బ్రహ్మ ప్రసాద్, సారంపల్లి రాజు, తిరుపతి, రమేష్, చంద్రయ్య, కళ్యాణం అనిల్, ప్రశాంత్, నాయిని నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తడగొండలో ఉచిత వైద్య శిబిరం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా 5వ రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోయినిపల్లి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా 70 మందికి పైగా మధుమేహం, రక్తపోటు కు సంబంధించిన రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని గ్రామంలో ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. కార్తీక్, ఏఎన్ఎం వసంత, ఆశా వర్కర్లు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డా. అరుణ్ బాబు, డా. మాధవి సహాయక అధ్యాపకులు డా. హిందూజా, ఆదర్శ రైతు శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. సాయంత్రం గ్రామంలో మాదక ద్రవ్యాలు నిర్మూలన పై నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించి, యువతను మత్తులో ముంచే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డు కట్ట వేసేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం సాంస్క ృతిక కార్యక్రమాలలో భాగంగా గ్రామస్తుల ముందు విద్యార్థులు మహిళా సాధికారత యొక్క ప్రాధాన్యత తెలియచేస్తు నాటకం ప్రదర్శించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి యువత పెద్ద ఎత్తున పోటీ చేయాలి

### -- అతికం రాజశేఖర్ గౌడ్

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలం స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి యువత పెద్ద ఎత్తున పోటీ చేయాలని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన సందర్భంగా బిసి లు ఐక్యతను పెద్ద ఎత్తున చాటి ఎన్నికలలో పోటీకి సిద్ధం కావాలని తెలిపారు. యువత ముందుకు వచ్చి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సంస్థ నాయకులు పాల్గొన్నారు.

## కమలాపూర్ ఆసుపత్రిలో వైద్య నిర్లక్ష్యం

### -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన వైద్య నిర్లక్ష్యం పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప్పల్ గ్రామానికి చెందిన తిరుమల అనే మహిళ ప్రసూతి కోసం ఆసుపత్రికి వెళ్లగా, ఆపరేషన్ సమయంలో కడుపులో కాటన్ ముక్క మర్చిపోవడం జరిగిందని



ఆయన తెలిపారు. ఇది పూర్తిగా డాక్టర్ల నిర్లక్ష్యయానికి నిదర్శనమని ఆయన అన్నారు. బాధ్యత వహించిన వైద్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆసుపత్రుల అభివృద్ధికి భారీగా ఖర్చు చేసి, ప్రజలకు ఉపయోగపడేలా మార్పులు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల స్థితి దయనీయంగా మారిందని విమర్శించారు. బాధిత మహిళకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్ తో పాటు ఆడబిడ్డకు రూ. 13,000, మగబిడ్డకు 12,000 అందించే వారిని గుర్తు చేశారు. ప్రభుత్వ వాహనంలో మహిళలను ఇంటికి సురక్షితంగా చేర్చే విధానం బిఆర్ఎస్ పాలనలో మాత్రమే ఉందన్నారు. బాధిత మహిళ తిరుమలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

## నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించాలి

### -- బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ రావు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కలపల్లి



సత్యనారాయణ రావు ఆరోపించారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులకు, కార్యకర్తలకు, వారి బంధువులకు ఈ పథకంలో లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని విమర్శించారు. వందకు వంద శాతం గ్రామసభలు నిర్వహించి, గ్రామసభ తీర్మానం మేరకు అర్హులైన లబ్ధిదారులను ఫైనల్ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన జీవో లోనే ఉందని, అలా కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వారి బంధువులకు ప్రభుత్వ పథకాలన్నీ పంచుతూ పోతాం అని అంటే చూస్తూ ఊరుకోమని కోర్టుకు వెళ్లి మరీ న్యాయపరంగా కొట్లాడుతామని స్పష్టం చేశారు.

## హుజూరాబాద వార్త



## సిసి కెమెరాల ఏర్పాటుతో గ్రామం నిఘా నీడలో ఉంటుంది

### -- సిఐ హరికృష్ణ

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామ కూడలిలో భవిష్య సేవా సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను సోమవారం ఇన్స్పెక్టర్



హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గ్రామ కూడలిలో సిసి కెమెరాల ఏర్పాటు వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సిసి కెమెరాలు సాక్ష్యంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సిసి కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామం నిఘా నీడలో ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సిసి కెమెరాల ఏర్పాటు కోసం ఆర్థిక సహాయం చేసిన గుండెడు గ్రామానికి చెందిన భవిష్య సేవ సంస్థ అధినేత నాగపూరి రాజును గ్రామస్తులతో కలిసి ఇన్స్పెక్టర్ అభినందించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం చల్లూరు గ్రామ శివారులో సోమవారం శిక్షణ ఎస్సై



సాయికృష్ణ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు తనిఖీలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, మైనర్లు వాహనం నడపడం, సెలఫోన్ ఉపయోగించి డ్రైవింగ్ చేయడం వంటి వాటితో ప్రమాదాల పై ప్రజల్లో అవగాహన కల్పించారు.

## కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య లోపం


### -- జిల్లా వైద్యాధికారుల విచారణ

### -- బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

### -- డిసిహెచ్ గౌతమ్ చౌహన్, డిఎంహెచ్ఓ అప్పయ్య

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ ఆపరేషన్ సమయంలో వైద్య నిర్లక్ష్యం కేసు వెలుగులోకి వచ్చింది. వానరాశి తిరుమలకు చేసిన ఆపరేషన్ తర్వాత కడుపులో కాటన్ బ్యాండేజ్ ప్యాడ్‌ను మరిచిపోయారని బాధితులు ఆరోపించారు. ఆపరేషన్ సమయంలో డాక్టర్లు చెవిలో బ్లూటూత్ పెట్టుకొని నిర్లక్ష్యంగా వ్యవహరించారని బంధువులు వెల్లడించారు. ఈ విషయంలో జిల్లా వైద్యాధికారులు డిసిహెచ్ గౌతమ్ చౌహన్, డిఎంహెచ్ఓ అప్పయ్య విచారణ చేపట్టారు. డిసిహెచ్ గౌతమ్ చౌహాన్ పేషెంట్ వద్దకు వెళ్లి జరిగిన ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకొని బంధువుల ఫిర్యాదు స్వీకరించారు. బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పేషెంట్, బంధువుల అభిప్రాయాన్ని తెలుసుకున్నామని, 3.5 కేజీల బిడ్డకు డెలివరీ కోసం సర్జరీ చేయాల్సి వచ్చిందని, సున్నితమైన ప్రదేశం కావడం వల్ల నరాలు చిట్లి బ్లీడింగ్ ఎక్కువగా జరిగిందని వివరించారు. ప్రస్తుతం పేషెంట్ ఆరోగ్యంగా ఉన్నదని, పూర్తిగా కోలుకోవడం కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించడానికి సిద్ధం చేశామని, కానీ పేషెంట్ బంధువులు అంగీకరించలేదని చెప్పారు. పూర్తి నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు.



# రైతులు నేల తల్లిని కాపాడండి

## పెద్దపల్లి ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రైతులు తాము వేసిన పంటలకు మోతాదులో రసాయనిక ఎరువులు వాడి నేలతల్లిని కాపాడాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు మండలం లోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఉషన్నపల్లి గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తల బృందం చే పెద్దపల్లి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాయం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ..మన ప్రజా ప్రభుత్వంలో రైతును రాజు చేయడమే లక్ష ్యంగా అన్నదాతలకు అవగాహన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు చెప్పే అవగాహన అంశాలు విషయాలు తప్పకుండా పాటించా లన్నారు రైతులు ఎడ్లను, ఆవులను,బర్రెలను సాదుకోవాలని వ్యవసాయ రంగాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని రైతుల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు11ఏళ్ల కాలం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, 10 ఏళ్ల రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. నాలుగున్నర ఎకరాల వరకు ఎకరాకు రూ. 6 వేల చొప్పున రైతు భరోసా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రీధర్ జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి మండల వ్యవసాయ అధికారి నాగార్జున మండల మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ స్థానిక మాజీ సర్పంచులు ఈద సత్యనారాయణరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజు వీణ న సదయ్య గ్రామ అధ్యక్షుడు ముస్కు మధు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ స్థాయి అవార్డును అందుకున్న కృష్ణవేణి హైస్కూల్

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని కృష్ణవేణి హైస్కూల్ జాతీయ స్థాయి అవార్డును అందుకుంది. 2025 విద్యా సంవత్సరానికి గాను లీడ్ ఎక్సలెన్స్ వారు జాతీయ స్థాయి లీడ్ శిక్ష అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని లే మెరిడియన్ బాంకెట్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని 8500లకు పైగా పాఠశాలలు పాల్గొన్నారు. మారుతున్న కాలానికి విద్యా విధానంలో చోటు చేసుకునే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటికి అనుకూలంగా కృషి, ప్రోత్సాహకాన్ని అందిస్తున్నందుకు కృష్ణవేణి హైస్కూల్కు నేషనల్ లీడ్ శిక్ష అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా లీడ్ ఎక్సలెన్స్ ఫౌండర్, సిఇఓ సుమతి కృష్ణవేణి డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డికి జాతీయ స్థాయి లీడ్ శిక్ష అవార్డును అందజేశారు. ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందనని ఈ సందర్భంగా డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కృష్ణవేణి



హైస్కూల్ ఈ అవార్డు అందుకోవడం పట్ల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి

## వ్యవసాయ మార్కెట్ ఎదురుగా బిజెపి ధర్నా

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే సన్న వడ్లను కొనుగోలు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. బిజెపి పట్టణ, మండల శాఖ ఆధ్వ ర్యంలో సోమవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐకెపి సెంటర్లు ఓపెన్ చేసి నెల రోజులు గడిచిన ఇప్పటికీ ప్రభుత్వం సన్న వడ్లు కొనుగోలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండి పడ్డారు. అలాగే సన్న వడ్లకి 500రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని అన్నారు. మొన్న కురిసిన వడగండ్ల వానకు పెద్దపల్లి నియోజకవర్గంలో దాదాపు 1700 ఎకరాల పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఏ రైతుకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. ఈ సన్న వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు అకాల వర్షాలు, భారీ గాలులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం సన్న వడ్లు కొనుగోలు చేయాలని, రూ.500 బోనస్ వెంటనే ప్రకటించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికైనా సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, వొళ్లె తిరుపతి, రాజమహంత, ఎర్రోళ్ల శ్రీకాంత్, పడాల శ్రీధర్, ఆడేపు రమేష్, గుర్ల సతీష్, చొప్పరి కృష్ణ, కోతుల సంజీవ్, శ్రీధర్ రెడ్డి, మామిడి ఉమేష్, వేణు, కనుకుంట్ల స్వామి, బర్ర సదానందం ,శివ, గాదాశి సతీష్, శివయ్య, పోగుల రాజు, కందుల రాజేందర్, మధుకర్, అధికారి శివ సాయి, అంజి, ముక్కెర కుమార్, వేల్పుల శ్రీనివాస్, ఆదర్శ్, రమేష్, శ్రీనివాస్, తిరుపతి, శివ, హర్ష, దిలీప్, అజయ్ తదితరులున్నారు.

# డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు అనాధ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 20లోపు అర్హత పరీక్ష లేకుండా దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు అనాధ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు), మరణ ధృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనా ఫైడ్ స్టడీ సర్టిఫికేట్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణంలోని బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 20వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్ను సంప్రదించాలని తెలిపారు.

# సిఐటియు సమ్మె నోటీసులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ వ్యాపార, వాణిజ్య సంస్థల యాజమానులకు ఈ నెల 20న దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా సిఐటియు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని,కార్మికులందరికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని తదితర డిమాండ్లతో సమ్మె నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కపాక శంకర్, ముత్తనూరు సంపత్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## కలెక్టరేట్లో ప్రజావాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని స్థానిక పరిణీత వాటర్ ప్లాంటు యజమాని నారగోని శ్రీనివాస్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఎస్సై శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని శ్రీనివాస్ ను ఎస్సై శ్రావణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బైరగొని ప్రభాకర్, మేడి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి ఆర్జీ 1లో త్వరలో జాబ్ మేళా

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు సింగరేణి ఆర్జీ 1లో త్వరలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించేందుకు జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉన్నతాధికారులతో జీఎం సోమవారం సమీక్ష నిర్వహించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా తల పెట్టనున్న జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించిన పనుల పురోగతి, చేపట్టాల్సిన ప్రణాళికల గురించి చర్చించారు. జాబ్ మేళాకు సంబంధించి హైదరాబాద్కు చెందిన 80 నుంచి 100 ప్రైవేట్ కంపెనీలు పాల్గొంటాయని, ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబంధించి కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. కంపెనీలలో పని చేసేందుకు ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు త్వరలో ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేసి వారికి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా నిర్వహణకు సంబంధించి అన్ని రకాల వసతులు, ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర వివరాలకు 9491144252 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు ఆంజనేయులు, ఆంజనేయ ప్రసాద్, వరలక్ష్మి ్మ, లక్ష్మి ్మరాజం, ధనలక్ష్మి ్మ బాయి, రాజేష్ కుమార్, అశోక్ రావు, శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

చొప్పదండి వార్త



# ఎమ్మెల్యే సత్యం కు మంత్రి పదవి రావాలని కొండగట్టు అంజన్నకు వినతి

మల్యాల, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఎందరో భక్తులు తమ కోరికలు నెరవేరాలని మొక్కుకుంటారు, కోరిక నెరవేరాలని ముడు పులు కూడా కడతారు, కానీ ఒ భక్తుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వీరాభిమాని కొండగట్టు ఆలయం కు వచ్చి స్వామివారి హుండీలో రూ ,500 నోట్ తో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు మంత్రి పదవి వచ్చేలా చూడు దేవుడా అని, మంత్రి పదవి వస్తే తమ ఊరు నుండి కొండగట్టుకు కుటుంబ సమేతంగా పాదయాత్రతో వచ్చి మొ



క్కు తీర్చుకుంటామని రాసిన లెటర్ ఆలయ హుండీలో ప్రత్యక్షమైంది, సోమవారం కొండగట్టు ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు చేశారు, లెక్కింపు చేస్తున్న క్రమంలో సత్యమన్న సైనికుడు పేరుతో ఓ హుండీ లెక్కింపులో ఈ లెటర్ లభించింది, స్వామి మీ వద్దకు పవన్ కళ్యాణ్ వచ్చి మిమ్మల్ని మొక్కుతే మీ ఆశీర్వాదం వల్ల ఉప ముఖ్యమంత్రి అయ్యారని, అలాగే మా సత్యం అన్నకు మంత్రి పదవి వచ్చేలా చూడు దేవుడా అని పేర్కొనడం ఎమ్మెల్యే సత్యం పై ఉన్న అభిమానానికి నిదర్శమని చర్చించుకుంటున్నారు.

## అనుమానిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలి

మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్

మల్యాల, ప్రభాతవార్త



గ్రామాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు, జిల్లాలో పలు చోట్ల గుర్తుతెలియని దొంగలు బైకులపై వచ్చి ఒంటరి మహిళలు కనిపిస్తే ఆభరణాలు లాక్కొని పారి పోతున్నారని, గుర్తుతెలియని వ్యక్తుల కదలికలపై డయల్ 100 కు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు, నంబర్ ప్లేట్ లేని బైక్ పై, మాస్కు ధరించి దగ్గరికి వచ్చినా, ఏదన్న అడ్రసు కావాలని అడిగినా వారిని నమ్మరాదని, ముఖ్యంగా మహిళలు ఇటువంటి సందర్భాలలో మెడ చుట్టూ కొంగు, చున్నీ, లేదా స్కార్ఫు కప్పుకొని ఆభరణాలను కంటికి కనబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, పశువులు,మేకలు, గొర్ల మంద వద్ద దొంగలు వాటిని ఎత్తుకెళ్తున్నట్లు తెలిసిందని, మల్యాల మండలం ప్రజలు దొంగల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, పశు సంపద కలిగిన వారు రాత్రి వేళలో భద్రతావరమైన జాగ్రత్తలు వహించాలని, దొంగతనాలు, అనుమానిత వ్యక్తుల పట్ల పోలీసులకు ప్రజలు సమాచారం అందించాలని ఎస్సై నరేష్ కుమార్ కోరారు.

## విలువలు పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలి

జిల్లా కార్యవాహ కొండేటి బాలరాజు

చొప్పదండి ప్రభాతవార్త,

దేశభక్తి సామాజిక సమరసత సాంస్కృతిక విలువలు పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కార్యవాహ కొండేటి బాలరాజు అన్నారు ఈమేరకు పట్టణంలోని సిద్దార్థ హై స్కూల్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రామడుగు కొత్తపల్లి ఖండల ప్రారంభిక్ శిక్షా వర్గ ముగింపు సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ వర్గలో స్వయంసేవకులకు దేశభక్తి, క్రమశిక్షణ, బౌద్దిక్ శారీరక్ అంశాలపై శిక్షణనిచ్చారు.పట్టణ ప్రముఖులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ దేశభక్తి, సామాజిక సమరసత, కుటుంబ విలువలు, సాంస్కృతిక విలువలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.సంఘ్ కార్యక్రమాల ప్రాముఖ్యతను, దేశభక్తి, శీలవంతమైన వ్యక్తిత్వ నిర్మాణంలో శిక్షా వర్గ ల పాత్రను వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్,జిల్లా ప్రచార ప్రముఖ్ గీకురు శ్రీనివాస్, వర్గ కార్యవాహ దీకొండ అన్వేష్, రామడుగు ఖండ కార్యవాహ డబుల్కార్ ప్రవీణ్,చేపూరి సత్యనారాయణ, ఒరుగంటి విష్ణువర్ధన్,గుండేటి శివశంకర్ , జగన్నాథం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం అంచనా వేయడానికి విచ్చేస్తున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో ఆదివారం కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించడానికి ఈరోజు మాజీ మంత్రి జీవన్ రెడ్డి విచ్చేస్తున్నట్టు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారి పర్యటన వివరాలు ఉదయం 11:00 గంటలకు తుంగూరు గ్రామంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించడం మధ్యాహ్నం 12 గంటలకు రేకులపెల్లి గ్రామంలో పర్యటిస్తరని స్థానిక నాయకులు తెలియజేశారు..

## రామన్నపేటలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు

మల్యాల, ప్రభాతవార్త



ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం , వ్యవసాయ శాఖ సంయుక్తంగా తలపెట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం సోమవారం మల్యాల మండలం రామన్నపేట లో నిర్వహించారు, ఈ సందర్భంగా, శాస్త్రవేత్త డాక్టర్ రజినీకాంత్ నీటి యాజమాన్యం, పంటల మార్పిడి వల్ల లాభాలు చెట్ల పెంపకంతో పర్యావరణ కలిగే ఉపయోగాలు గురించి వివరించారు, మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ సాయినాథ్ మాట్లాడుతూ అధిక నత్రజని రసాయన ఎరువులు వల్ల కలిగే దుష్ప్రభావము, వివిధ పంటలలో రసాయన ఎరువుల వినియోగం , కొనుగోలు విత్తన, పురుగు మందులు , రసాయనిక ఎరువుల రసీదులను భద్రపరచడం గురించి రైతులకు వివరించారు. వివిధ పంటల యాజమాన్యం, ప్రభుత్వ పథకాలు, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ లో వివరిస్తూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేసుకోవాలని,కేంద్ర ప్రభుత్వం నుంచి అమలు పరిచే వ్యవసాయ పథకాలకు అందుకోవాలని వివరించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్,ఏఈవోలు శ్రీనివాస్, ఎన్ కారుణ్య కుమార్, మంజుల, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, వెలమ లక్ష్మారెడ్డి, వోలి మహ్మద్,సతీష్ రెడ్డి, తిరుపతిరెడ్డి, తిరుపతిరెడ్డి, . లింగారెడ్డి,వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఉదయ్ సాయి ,నాగేశ్వర్ పాల్గొన్నారు.

## చొప్పదండిలో అతి స్వల్ప భూకంపం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలో భూమి అతి స్వల్పంగా ప్రకంపించింది సాయంత్రం ఏడు గంటల తర్వాత రెండు సెకండ్ల పాటు భూమి కంపించినట్లు అనిపించినట్లు స్థానికులు తెలిపారు ఇంట్లో పనులు చేసుకునేవారు స్వల్ప కదలిక రావడంతో పరుగుపరుగున బయటికి వచ్చారు అనంతరం పరిస్థితి యథావిధిగా స్థిరంగా ఉండటంతో ఊపిరి పీల్చుకున్నారు

## బీర్ పూర్ మండలంలో స్వల్ప భూ ప్రకంపనలు

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో మండల కేంద్రం తొ పాటు తుంగూర్ మరియు చుట్టు ప్రక్కల ఆయా గ్రామాల్లో మూడు నుండి ఐదు సెకండ్ల పాటు ఒక్కసారిగా భూమి కనిపించిందని, మండలం పలుచోట్ల ఈ ఘటనలు చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. మండలం ఆయా గ్రామాలలో భూమి కంపించడంతో ఇంట్లోని వస్తువులు ఒకసారిగా కింద పడిపోయాయని స్థానికులు తెలిపారు. స్వల్పంగా భూకంపం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. . ఒక్కసారిగా భూకంపం రావడంతో కొన్నిచోట్ల ఇళ్లలోనుండి భయంతో ప్రజలు బయటకి పరుగులు తీశారు. మండలంలో ఒకవైపు వడగండ్ల వర్షం మరోవైపు తీవ్రమైన ఈదురు గాలులు, గ్రామాలన్నీ అందాకారం ఈ సమస్యలతో పాటు అనుకోని పరిమాణంగా భూ ప్రకంపనలు సంభవించడంతో ప్రజలంతా తీవ్ర భయాందోళనకు అసలు ఏం జరుగుతుందోనని ప్రజలంతా రోడ్డుపైన గుమిగుడి చర్చించుకోవడం కనిపించింది. కరీంనగర్ కేంద్రంగా భూకంపం సంభవించి భూకంపా తీవ్రత 3.9 గా రిక్టర్ స్కేల్ పై నమోదయింది.ఇంకా పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది

## అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలపై చర్యలు తీసుకోవాలి

మల్యాల, ప్రభాతవార్త:



తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను గుర్తించి , గడువు ముగిసి, వీసా కలిగి ఉన్నా, సస్పెండ్ చేయబడిన వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని , దేశభద్రతను కాపాడేందుకు కేంద్ర నిర్ణయాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన వేగం పెంచి , అక్రమంగా ఉంటున్న చొర బాటు దారులను పట్ల కఠినంగా వ్యవహరించాలని మల్యాల మండల బిజెపి నాయకులు సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాణి కి వినతిపత్రం అందజేశారు, కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం ,జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు, మాజీ ఎంపిటిసి కొల్లూరి గంగాధర్ ,మాజీ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ నాయకులు బొబ్బిలి వెంకటస్వామి, యాదవ్ నులుగొండ సురేష్, కల్లేటి రమేష్ ,కటకం లత, పిల్లి రాజశేఖర్ ,బొడిగ సురేష్, చక్రం గౌడ్ ,నడిపి మల్లేశం ,గుగ్గిల గంగారాం ,సామ మైపాల్, కొను శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్ ,గౌతమ్, జనగాం రాములు ,డబ్బు గోవర్ధన్, రమేష్ హరీష్, నాగరాజ్, నీలం రవి ,నల్ల జీవన్ రుత కిషన్, సున్నాకుల శ్రీనివాస్ మోనిక్,హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## మహా వృక్షాలను నరికి వేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

మల్యాల, ప్రభాతవార్త



కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని రాజారం సమీపంలో గుట్టు చప్పుడు కాకుండా రాత్రికి వేళల్లో భారీ వృక్షాలను మాయం చేస్తున్నారనీ పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ ప్రకృతి ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు,ఇండ్ల కు అడ్డువస్తే అడ్డువచ్చిన కొమ్మలను తొలగించాలి కానీ పూర్తిగా బారి వృక్షాన్ని తొలగిస్తున్నారని, చెట్లను నరికి వ్యాపారం చేస్తున్నారా అనుమానాలు రేకెత్తుతున్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు సిసి కెమెరాల ద్వారా నరికివేతకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు .

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామంలో బీద కుటుంబానికి చెందిన పల్లకొండ పెద్ద నరసయ్య అనే వ్యక్తి ఇటీవల మృతి చెందగా, లంబాడి పెల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు మిల్కూరి మల్లారెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి 25 కిలోల బియ్యం అందజేశారు, కార్యక్రమంలో కొమ్మన వేణి తిరుపతి, ఎడిపల్లి శ్రీనివాస్, బండారి శివన్న తోడేటి అజయ్, ఇటిక్యాల రాజన్న ,బండారి గంగరాజు, కొండవెల్లి మల్లేష్ ,సింగారి నరేష్, ఇటిక్యాల నరేష్ ,గుడిసె చంద్రయ్య పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూ లైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

### వేములవాడ రాజన్న సేవలో సింగర్ మానుకోట ప్రసాద్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం సింగర్ మానుకోట ప్రసాద్ దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం తర్వాత నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. సింగర్ మానుకోట ప్రసాద్ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, తెలంగాణలో ఏ ప్రాంతంలో ఏ ఇంట్లో పనులు మొదలు పెట్టాలన్న వేములవాడ రాజన్నను దర్శించుకొని మొదలు పెట్టడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. చాలా సార్లు స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు. త్వరలోనే వేములవాడ రాజన్న గుడిపై, రాజన్నపై కొత్త సాంగ్‌తో మీ ముందుకు వస్తున్నానని పేర్కొన్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ టెంపుల్ ఛానెల్ ఎస్ఆర్ఆర్ఎస్‌డి యూట్యూబ్ చానెల్‌ను లైక్, షేర్, సబ్‌స్క్రైబ్ చేయడం ద్వారా ఆలయంలో జరిగే పూజలు, వార్తల వివరాలను, సమాచారం మీరు త్వరగా చూడవచ్చని అన్నారు.

## ప్రవేశాలకు నోటిఫికేషన్

కొనరావుపేట, ప్రభాతవార్త.

తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైనట్లు కొనరావుపేట తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ అంచ శివ కుమార్ రెడ్డి తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు సేవ మే 5, 2025 నుండి మే 20, 2025 వరకు అందుబాటులో ఉంటుందని, ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న సంస్థ నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుందని, సర్టిఫికెట్ల ధృవీకరణ, ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం 27 నుండి 31 మే 2025 వరకు పూర్తవుతుందని, సీట్ల కేటాయింపు ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలలో మెరిట్, రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ఉంటుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్‌బుక్‌లు, ఎమ్‌సెట్, నీట్ కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం, రీటెల్, బ్యూటీ అండ్ వెల్‌నెస్‌లో వృత్తిపరమైన కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, పని గంటలకు మించి వివిధ సహపాఠ్య కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఒక ఉన్నత సంస్థలో భాగమయ్యే అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### చందుర్తి మండలంలో స్వల్ప భూకంపం


చందుర్తి మే 5 ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం సాయంత్రం స్వల్ప భూకంపం సంభవించింది, సాయంత్రం ఆరు గంటల 47 నిమిషాలకు సుమారు ఐదు సెక న్లపాటు భూమి కంపించడంతో గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ భూకంప తీవ్రత రిక్టార్ స్కేల్ పై 3.9 గా నమోదైనట్లు సమాచారం.

## ఆలయ వార్షికోత్సవానికి ముస్తాబైన చందుర్తి సాయిబాబా ఆలయం

### ఈనెల 7న ఆలయంలో ప్రత్యేక పూజలు

చందుర్తి మే 5 ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో కొలువు దీరిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వార్షికోత్సవానికి ముస్తాబయింది. ఈనెల 7వ తేదీన బుధవారం సాయిబాబా ఆలయ 33వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి, వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని రంగులతో ముత్యాబు చేశారు. ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవాన్ని మే 7 తేదీన ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేస్తారు, ఇదే గ్రామానికి చెందిన పుల్లూరి భూమయ్య 34 సంవత్సరాల క్రితం తన సొంత డబ్బులతో ఆలయాన్ని నిర్మించారు, అప్పటినుండి ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది, బుధవారం జరిగే ఆలయ వార్షికోత్సవానికి పుల్లూరు భూమయ్య తనయుడు పుల్లూరి మల్లేశం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు, వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నారు, వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు, ఆలయ కమిటీ అధ్యక్షులు పొంచేట్టి తిరుపతి, కమిటీ సభ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

## వట్టిమల్ల గొల్లపల్లి ప్రధాన రహదారిపై రైతుల రాస్తారోకో ధర్నా

కొనరావుపేట, ప్రభాతవార్త.

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుపుతున్నందుకు నిరసనగా కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామ రైతులు సోమవారం రోడ్డెక్కారు. ఆరుగాలం కష్టపడి పండిరచిన వడ్లను నెల క్రితమే మార్కెట్ యార్డ్‌కు తరలించినప్పటికీ ఇప్పటికీ కొనుగోలు జరగకపోవడంతో రైతులు గ్రామంలోని ప్రధాన రహదారిపై వడ్ల బస్తాలతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజూ ఐకెపి సెంటర్‌కు వెళ్లి తిరిగే పరిస్థితి ఎదురవుతోందని, వడ్ల సంచులు లేవన్న సాకుతో అధికారులు కొనుగోలు నుంచి వెనుకడుగేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం రైతుల కోసం ఉందని చెప్పుకుంటూ, ఇలాంటి నిర్ల క్ష్య ధోరణి చూపడం బాధాకరమని తెలిపారు. రైతులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి తమను ఆదుకోవాలని కోరారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించారు. వెంటనే ఎఎస్ఐ తిరుమల్ చేరుకొని, రైతులకు కొనుగోలు చేయడానికిపై అధికారులు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో వారు విరమించారు.

## జోగాపూర్ లో బీరప్ప ఉత్సవాలు

### ఘనంగా కామరాతి కళ్యాణం

చందుర్తి మే 5 ప్రభాతవార్త.



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో బీరప్ప ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి , ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కుర్మ సంఘం నాయకులు, కుల సభ్యులు బీరప్ప పట్నాలు, ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, బీరప్ప ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు సోమవారం బీరప్ప కామరాతి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు, 6వ తేదీన జోగుపట్టుట, నాగవెల్లి బోనాలు, 7 వ తేదీన నాగవెల్లి పట్నం, అగ్నిగుండాలు 8 వ తేదీన ఎట్టి మూల్లె లు, 9వ తేదీన గారడి వేషం, దిష్టి కుంభం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు, ఈ ఉత్సవాలలో గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

వేములవాడ వార్త

## పాకిస్తాన్ దేశస్థులను బహిష్కరించాలని వినతిపత్రం అందజేత

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



పహల్గంలోని టెర్రరిస్టులు అమాయక హిందువులను కాల్చి చంపడంలో పాకిస్తాన్ హస్తం ఉందని భారత దేశంలో ఉన్న పాకిస్థానీయులందరినీ వెంటనే బహిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నేడు భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దేశ ప్రధాని మోదీ ఆదేశించిన విధంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఇప్పటికే దేశద్రోహులను గుర్తించి వారిని దేశం విడిచిపోయేలా చర్యలు తీసుకున్నారు మన రాష్ట్రంలో కూడా వివిధ పట్టణాల లో గ్రామాలలో నివసిస్తున్న దేశద్రోహులను గుర్తించి వెంటనే వారిని మన దేశం నుంచి తరిమివేసేలా చర్యలు తీసుకోవాలి కోరారు ఈ కార్యక్రమంలో అన్నం నరసయ్య గుడిసె మనోజ్ వివేక్ రెడ్డి కట్కం శ్రీనివాస్ నేరెళ్ల సాయి తడక రాజు బుర్ర మనీష్ నామాల శేఖర్ రేగుల శ్రీకాంత్ మామిళ్ల లక్ష్మీరాజు సగ్గు రాహుల్ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి మృతి పట్ల న్యాయవాదుల సంతాపం

వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి గిరిజ ప్రియదర్శిని మృతి పట్ల సోమవారం వేములవాడ బార్ అసోసియేన్ ఆధ్వర్యంలో బార్ హాల్లో న్యాయవాదులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించి, నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె సదానందం, వేముల సుధాకర్ రెడ్డి, విద్యాసాగర్ రావు, కిషోర్ రావు, కటకం జనార్ధన్, నక్క దివాకర్, పంపరి శంకరయ్య, గుజ్జె మనోహర్ తదితరులు ఉన్నారు.

## కొనరావుపేట మండలంలో స్వల్ప భూకంపం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలో సోమవారం స్వల్పంగా భూకంపం సంభవించింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో గ్రామాల్లోని ప్రజలు భయాందోళనకు గురై ఇండ్ల నుంచి బయటకు వచ్చారు. కాగా రిక్టార్ స్కేల్‌పై 3.9 తీవ్రత నమోదు అయినట్లు అధికారులు తెలుపుతున్నారు.

# ఆరోగ్యం బాగుకోసం నడక శ్రేయస్కరం



మంథని ప్రభాతవార్త

ప్రస్తుతం మానవ జీవన శైలిలో వస్తున్న మార్పులు, తగ్గుతున్న శారీరక శ్రమ, ఆహార అలవాట్లు అనేక రుగ్మతలకు దారి తీస్తున్నాయని, ప్రతీ రోజు కనీసం అరగంట నడక ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కారంమని వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. సోమవారం వాకార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల్లో ఆరోగ్యం పట్ల మరింత చైతన్యం పెరిగిందని, నడక, యోగా, వ్యాయామంపై అత్యధికులు ఆసక్తి చూపుతున్నారని క్రమం తప్పకుండా రోజూ నడిస్తే మధు మేహం వచ్చే అవకాశం తగ్గుతుందన్నారు. అలాగే మధుమేహ ఉన్నా సరే గ్లూకోజు అదుపులో ఉంటుందని, అధిక రక్తపోటు, గుండె, క్యాన్సర్ సమస్యలు తదితర ముప్పును తగ్గిస్తుందని, శరీర బరువును నియం త్రిస్తుందని, మానసిక ఒత్తిడి, నిద్రలేమిని అధిగమించవచ్చునని, జీవ క్రియలను మెరుగుపర్చుతుందని, మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షి త్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ వాకర్స్, జర్నలిస్టులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు రావికంటి మనోహర్, కొమరోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి గంధం ఆంజనేయులు, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, గెజిటెడ్ అధికారుల సంఘం సంస్క ృతిక కార్యదర్శి రావుల తిరుమల్, సహాయ కార్యదర్శి తాటి సమయ్య గౌడ్, కోశాధికారి సిలివేరి సతీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కోమురోజు మారుతి బర్ల సంపత్, బాసాని సాగర్, రాజిరెడ్డి హరీష్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

జగిత్యాల జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈవీఎం గోడౌన్ ను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, కోరు ట్ల ఆర్డిఓ జివాకర్ అర్బన్ తహసిల్దార్ రాంమోహన్, ఎలక్షన్ సూప ́రింటెం డెంట్, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుం టు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



మండలం పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆ ధ ్వ ర ్య ం లో జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం కండ్లపల్లి చర్లపల్లి గ్రామంలో సోమవారం 49 తెల్ల జాతి పశువులకు 90 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు ఇట్టి కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ ్రతి సూక్ష్మ ్రజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు గంగాధర్ విశాల్ నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి సిఅండ్ఎండికి సమ్మె నోటీసులు



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌కు హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు సోమవారం సమ్మె నోటీసులను అందజేశారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ సెంట్రల్ డి.శ్రీనివాసులుకు సమ్మె నోటీసులు అందజేశారు. బొగ్గు పరిశ్రమల రక్షణ, నూతన బొగ్గు గనులు, నాలుగు లేబర్ కోడ్ రద్దుల, కనీస వేతనం 26వేలు, సమాన పనికి సమాన వేతనం తదితర 17 డిమాండ్ల పరిష్కారంకై సమ్మె పాల్గొంటున్నట్లు నాయకులు తెలిపారు. సమ్మె నోటీసులు అందజేసిన వారిలో నాయకులు రియాజ్ అహ్మద్, జె.సీతారామయ్య, కామెర గట్టయ్య, జి.రాములు, మణిరాంసింగ్, మహేందర్, బోసు, ఏడుకొండలు, కృష్ణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

## న్యాయమూర్తి అకాల మృతికి బార్ అసోసియేషన్ సంతాపం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజి ప్రియదర్శిని హఠాన్మరణం న్యాయ వ్యవస్థకు తీరని లోటని గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ అన్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజి ప్రియదర్శిని హఠాన్మరణంకు సంతాపంగా గోదావరిఖని బార్ అసోసియేషన్ సోమవారం సభను నిర్వహించింది. సభ ప్రారంభంలో జస్టిస్ ప్రియదర్శినిని స్మరిస్తూ న్యాయమూర్తులు, న్యాయవాదులు నివాళి అర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ సంతాప సభలో అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాస రావు, సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్, జూనియర్ సివిల్ జడ్జిలు నల్లాల వెంకట సచిన్ రెడ్డి, వెంకటేష్ దుర్వ, కుమారి స్వారీక, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, జాయింట్ సెక్రటరీ ముచ్చకుర్తి కుమార్, క్రీడా సంస్కృత కార్యదర్శి ప్రదీప్ కుమార్, నాయకులు ఉమర్, సభా, గాదె శ్రీలత తదితరులున్నారు.

# మంథని వార్త



## స్వల్ప భూకంపం

సారంగాపూర్ ప్రభాత వార్త :

మండలంలో మండల కేంద్రం తొ పాటు రేచపల్లి ఆయా గ్రామాల్లో మూడు నుండి ఐదు సెకండ్ల పాటు ఒక్కసారిగా భూమి కనిపించిందని, మండలం పలుచోట్ల ఈ ఘటనలు చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. మండలం ఆయా గ్రామాలలో భూమి కంపించడంతో ఇంట్లోని వస్తువులు ఒకసారిగా కింద పడిపోయాయని స్థానికులు తెలిపారు. స్వల్పంగా భూకంపం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. . ఒక్కసారిగా భూకంపం రావడంతో కొన్నిచోట్ల ఇళ్లలోనుండి భయంతో ప్రజలు బయటకి పరుగులు తీశారు. ఇంకా విషయాలు తెలియాల్సి ఉంది

## సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ



మంథని ప్రభాతవార్త

మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె పోస్టర్లను సిఐటియు నాయకులు సోమవారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు లేబర్ కోడ్లు అమలయితే కార్మికులు యజమానులకు బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు లేబర్ కోడ్లు రద్దు తో పాటు ఇతర కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఈనెల 20న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, మల్లేష్, దేవేందర్, రాజయ్య, రాజేందర్, పోచమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు

## పారా వెటర్నరియన్స్ నిరసన తెలుపుతూ విధులు నిర్వహణ...



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పశు వైద్య పశుసంవర్ధక శాఖలో టీఎస్జీవి ఏ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లాలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ కృష్ణమాచారి పై వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వెంకట్ యాదవ్ మాట్లాడిన అసభ్యకరమైన మాటలను ఖండిస్తూ సోమవారం జిల్లాలో పనిచేస్తున్నటువంటి వెటర్నరీ అసిస్టెంట్లు లైవ్ స్టాక్ అసిస్టెంట్లు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ వివిధ సబ్ సెంటర్ల యందు ప్రాథమిక పశు వైద్య సెంటర్ ల యందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ పశువుల గాలి కుంటూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు తక్షణమే ప్రభుత్వం డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్ కార్యదర్శి నాగేందర్ రెడ్డి కోశాధికారి గణేష్ ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు

## వేసవి శిక్షణా తరగతుల శిబిరాన్ని సద్వినియోగించుకోవాలి.

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి ప్రభాతవార్త.



వేసవి సెలవుల్లో విద్యార్థిని విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.వేసవి సెలవులను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగించుకునేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా వారిచే ధర్మపురి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల శిబిరాన్ని సోమవారం లక్ష్మణ్ కుమార్ తన సతీమణి కాంత కుమారి తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు వృధా చేయకుండా ఇట్టి శిక్షణ తరగతుల్లో చేరినట్లయితే మంచి అలవాట్లు తోపాటు నైపుణ్యాలు అలవర్చుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే మండల విద్యాధికారిని సీతాలక్ష్మీ మాట్లాడుతూ 15 రోజులపాటు ఇట్టి శిక్షణ శిబిరం కొనసాగుతుందని, 6 నుండి 9 వ తరగతి చదివే విద్యార్థులకు మంచి అవకాశంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 నుండి 11 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారని ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినించుకోవాలని సూచించారు. శిక్షణ శిబిరంలో చేరడానికి శిక్షణ శిబిరం కోఆర్డినేటర్ రావులపల్లి శ్రీనివాసును సంప్రదించాలని ఆమె సూచించారు.

## విద్యుత్ లైన్ తొలగించాలని వినతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని చైతన్య నగర్ లో గృహ సముదాయాలలో ఉన్న సబ్ స్టేషన్ నుండి వెనుగుమట్లకు వెళుతున్న 11 కెవి ఫీడర్ విద్యుత్ లైన్ ను తొలగించాలని కాలనీవాసులు సోమవారం విద్యుత్ ఏ ఇ కొక్కు రాకేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గతం లో 11 కేవీ విద్యుత్ తీగలు తెగి పడి పక్కన గృహాల లోని వారు విద్యుత్ షాకు గురయ్యారని ఆదివారం రోజున కూడా విద్యుత్తు తీగ తెగి పడటంతో ఆస్తి నష్టం జరిగిందని అదృష్టవశాత్తు పెద్ద ప్రమాదం తప్పిందన్నారు విద్యుత్ తీగల వల్ల ఎప్పుడు ఏలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నామని అట్టి విద్యుత్ లైన్ ను తరలించాలని ఈ సందర్భంగా విద్యుత్ ఏఈకి విన్నవించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కాలనీవాసులు సంఘం కళ్యాణ్, మనపాటి వెంకటేష్, కందుకూరి రాజవ్వ, అర్చన పెళ్లి పద్మ, బొడుగం గంగ జమున,రజిత, మహిళలు పాల్గొన్నారు.

## గురుకులంలో సీటు ఖాయం చేయాలని మంత్రికి వినతి పత్రం

ధర్మారం ప్రభాతవార్త

ధర్మారం మండలంలో సోమవారం ఈరోజున ఇటీవల సాంఘిక సంక్షేమ శాఖ, బిసి గురుకుల పాఠశాలలలో 5వ తరగతిలో ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ రావడంతో మా పిల్లలు ఎంట్రన్స్ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించారని, సీటు వచ్చిన పాఠశాలలకు వెళ్లి అడ్మిషన్ చేసుకోవాలని కోరితే వయస్సు తక్కువ ఉన్నదని అడ్మిషన్ చేసుకోవడం లేదని మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన దయ్యాల రమేష్, మండల కేంద్రానికి చెందిన కాంపల్లి మల్లేశం సోమవారం ధర్మారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్కకు వినతి పత్రం ఇచ్చి తమ పిల్లలకు సీటు వచ్చిన పాఠశాలలో సీటు ఖాయం చేయాలని వేడుకున్నారు,అనంతరం మంత్రి సీతక్క స్పందిస్తూ పరిశీలన చేసి సంబంధిత గురుకులాల కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు.

## ధర్మారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ధర్మారం ప్రభాతవార్త :

ధర్మారం మండలంలో సోమవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు భాగంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ గడ్డం, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రామారావు, మరియు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖామాత్యులు ధనసరి అనసూయ( సీతక్క,) ధర్మారం మండలంలోని తెలుగువాడ నుంచి ఎండపల్లి క్రాస్ రోడ్డు వరకు మూడు కోట్లతో 20 లక్షల తో నిర్మించే బీటీ రోడ్డు పనులకు, మరియు కిల వనపర్తి లో 12 లక్షల గ్రాంటు సిఆర్ఆర్ నిధులతో మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు ధర్మారం మండలం రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు, పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కండ్ల లాగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రజల సంక్షేమమే మరవడం లేదని అదే సమయంలో అభివృద్ధి నిర్మించడం లేదని, అదే పంతంగా కొనసాగిస్తూ పాలన జరుగుతుందని తెలిపారు. వెనకబడిన నియోజకవర్గాలకు అత్యధికంగా నిధులు ఇవ్వాలని లక్ష్యంతో పంచాయతీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ నుంచి నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా కులగన చేపట్టాలని రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను మొట్టమొదటిసారి అమలు చేసింది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. మన రాష్ట్రంలో చేసిన కులగలను ఆదర్శంగా తీసుకొని కేంద్రం కులగన ప్రకటించడం సంతోషకరమని, పేదలకు అత్యంత పెద్దలకు, లబ్ధి జరిగే స్కీములు అన్ని కూడా ముందుకు తీసుకురావడం జరిగింది. ఇవాళ్ళ పేదింటి బిడ్డలు కొనుక్కుంటే సన్న బియ్యం 40, సన్న బియ్యం 50, 60 రూపాయలు కూడా ఉన్నది. మన ప్రభుత్వం ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం ఇచ్చి వారిని కడుపునిండా తినే విధంగా ఉన్నత వర్గాలకు దీటుగా సన్నబియ్యాన్ని పంపకం గాని, మా ప్రభుత్వం 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం, మరియు సన్న వడ్లకు బోనస్గా 500 రూపాయలు ఒకే సంవత్సరంలో నాలుగున్నర లక్షల ఇళ్లకు పేదలకు 5 లక్షల చొప్పున ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేదవారి కలలు నెరవేర్చి లాగా, ప్రతి ఒక్కరూ సపోర్ట్ చేయగలరని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ధర్మారం ఏఎంసీ మార్కెట్ చైర్మన్ గ్రూప్ ల నాయక్, ధర్మారం మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బద్దం గంగారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాడే సూర్యనారాయణ, దేవి జనార్ధన్, కొత్త నరసింహులు, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వచోధన్ ట్రస్ట్ సేవలు అభినందనీయం.

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

ధర్మపురి, ప్రభాతవార్త.



విద్యార్థిని విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించేలా కృషి చేస్తున్న స్వచోధన్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.స్వచోధన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు వివిధ విభాగాల్లో నైపుణ్యాలను పెంపొందించేలా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచీతూ నెల రోజుల పాటు ఇట్టి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇందులో యోగా, ఫిట్నెస్, మెడిటేషన్, కమ్యూనికేషన్స్ స్కిల్స్ తోపాటు వివిధ విభాగాల్లో నైపుణ్యాలు పెంచుకోవడానికి మంచి అవకాశం అని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సీతాలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, స్వచోధన్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## మంత్రి సీతక్కకు ఘన స్వాగతం

కాంగ్రెస్ అభిమానుల్లో ఉప్పొంగిన ఉత్సాహం

ఎండపల్లి, ప్రభాతవార్త,



పలు మండలాలలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో బాగంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ల తో కలిసి విచ్చేసిన పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్కకు మండలం లోని రాజారాంపల్లి గ్రామ కూడలిలో మండల కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ను ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభిమానులకు మంత్రి సీతక్క అభివాదం చేయడంతో అభిమానుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. ఆనందం వ్యక్తం చేస్తూ ముందుకు సాగారు.కాగా మంత్రి సీతక్కని చూడడానికి అభిమానులు చాలా మంది తరలి వచ్చి చూసిన ఆనందంలో అభిమానుల ముఖాల్లో చిరునవ్వులు చిందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి. పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య,గెల్లు శ్రీనివాస్, గాజుల విజయ్.సోమిసెట్టి రమేష్,గాజుల లక్ష్మణ్,చంద్ర మోళి,పలువురు కాంగ్రెస్ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

## రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలం లోని వెనుగుమట్ల గ్రామంలో రజక సంఘం సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వోడ్నాల రాజేశం, ఉపాధ్యక్షుడిగా దొనకంటి సురేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిగా రజకుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని సంఘ అభివృద్ధికి తోడ్పడుతూ సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటామని అన్నారు. అనంతరం సభ్యులు నూతన కార్యవర్గానికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు

## స్వల్పంగా కంపించిన భూమి

గొల్లపల్లి ,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రం తోపాటు మల్లన్నపేట,రాపల్లి,చిల్వాకోడూర్ మరియు మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం స్వల్పంగా భూమి కంపించింది దాంతోపాటు శబ్దం కూడా రావడంతో ఏమవుతుందో అర్థం కాక ప్రజలు భయాందోళనలకు గురయ్యారు ఇళ్లలో గిన్నెలు కింద పడటంతో ఇంటిలో నుండి ప్రజలు బయటకు పరుగులు తీశారు

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

ప్రభాతవార్త ఎలిగేడు:



రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం భూభారతి పోర్టల్ తీసుకువచ్చి భూ సమస్యలను పరిష్కరిస్తుందని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు సోమవారం ఎలిగేడు బురహాన్ మియాపేట గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్నవారు తమ దరఖాస్తులను రెవెన్యూ సదస్సులలో అందిస్తే విచారణ చేసి భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు ఐకెపి ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను దూలికట్ట బురహాన్‌పేట కేంద్రాలను పరిశీలించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశించారు నాణ్యమైన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని ధాన్యాన్ని నాణ్యత పరిశీలించి ఎఫ్ క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తామన్నారు శివ పెల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు ఇందిరమ్మ ఇల్లు త్వరగా గ్రౌండింగ్ చేసి పనులను ప్రారంభించుకోవాలన్నారు బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు లక్ష రూపాయలు విడుదల చేశామన్నారు దూలికట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు కలెక్టర్ వెంట ఇంచార్జి ఆడియో సురేష్ అడిషనల్ డీఆర్డీఏ రవికుమార్ తహసిల్దార్ బషీరుద్దీన్ ఎంపీడీవో భాస్కర రావు డి సి ఓ శ్రీ మాల రఘోపాటి సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త;





భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంత రావు పేట గ్రామంలో రెవెన్యూ సదస్సుకు విప్ లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మణ్ కుమార్ కోరారు.. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా అధికారులు సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ భూ భారతి చట్టంపై రైతులు అవగాహన కల్పించారు., రైతుల రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు పెండింగ్లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను ఈరోజు కాకుండా రేపు కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ మజీద్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల గ్రౌండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెటర్నరీ ఉప కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలల్లో ఇదివరకే మంజూరైన మౌలిక సదుపాయాల పనులకు సంబంధించి గ్రౌండింగ్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో అన్ని శాఖల హెచ్.ఓ.డీలు, ఎంపీడీవోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రహరీ, టాయిలెట్స్, కిచెన్ షెడ్ వంటి మౌలిక అవసరాల నిర్మాణానికి పనులు మంజూరు చేశామని తెలిపారు. ఇంకా కొన్ని అభివృద్ధి పనులకు ఇప్పటికీ గ్రౌండింగ్ వర్క్ పూర్తి కాలేదన్నారు. సంబంధిత శాఖల హెచ్ ఓ డి లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక చొరవతో ఎంపీడీవో, ఆర్డీవోల సమన్వయంతో ఈ నెల 31లోగా గ్రౌండింగ్ వర్క్ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాస యోజన దరఖాస్తుల విచారణ ప్రక్రియ ముగిసిన వెంటనే దరఖాస్తుదారుల వివరాలు బ్యాంకులకు పంపించాలని సూచించారు. అర్హత ఉన్న లబ్ధిదారుల వివరాలను గుర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి విచారణ అధికారులు పకడ్బందీగా విచారించాలన్నారు. అనర్హులకు మంజూరైనట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరంఅడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ నుండి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు, గ్రామపంచాయతీ భవనాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చామని తెలిపారు. స్థల కేటాయింపు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా వ్యవస్థ పై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మతులు చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను ఇదివరకే గుర్తించామని, ఆ భవనాల్లోకి అంగన్వాడీ కేంద్రాలను, ఆరోగ్య ఉప కేంద్రాలను తరలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

జగిత్యాల జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈవీఎం గోడౌన్ ను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, కోరుట్ల ఆర్డిఓ జివాకర్ అర్బన్ తహసిల్దార్ రాంమోహన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇటీవల ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని సోమవారం ఉదయం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల సీఎంను కలిశారు.సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడానికి తమ కమిటీ అధ్యయనం చేసి నివేదిక తయారు చేస్తుందని డా. వినోద్ అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అనిల్ ఈరవత్రి ఈ సందర్భంగా అన్నారు.

# కోరుట్లలో కంపించిన భూమి

**భయాందోళనలకు గురైన ప్రజలు**

కోరుట్ల, ప్రభాతవార్త :



ఎన్నడూ లేని విధంగా కోరుట్ల పట్టణంలో ఒక్కసారిగా భూమిలో ప్రకంపనలు రావడంతో పట్టణవాసులు భయాందోళనలకు గురయ్యారు. కోరుట్ల పట్టణంలో సాయంత్రం 6 గంటల 50 నిమిషాలకు ఒక్కసారిగా భూమిలో కదలిక వచ్చి పెద్ద శబ్దం రావడంతో ఏం జరిగిందో తెలియని పరిస్థితుల్లో పట్టణ వాసులంతా ఇంటి నుంచి బయటకు పరుగులెత్తారు. సుమారు రెండు సెకండ్ల పాటు భూమి కంపించడం ద్వారా ఇంటిలోని వస్తువులు కింద పడిపోగా, ప్రజలు ఉన్నచోట నుండే కదలడంతో ఆందోళన చెందారు. ఈ భూ ప్రకంపనాలు కోరుట్ల పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో కూడా రావడంతో అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రెండు సెకండ్ల పాటు భూమి కనిపించడంతో ఎలాంటి నష్టం జరగకపోవడంతో ప్రజలు పీల్చుకున్నారు.

# వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం

**సెల్‌ఫోన్‌లతోనే కాలం గడుపుతున్న సిబ్బంది**

ప్రభాతవార్త ఎలిగేడు



రెవెన్యూ సదస్సుకు వచ్చిన రైతులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్యం అందించాలని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎలిగేడు నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది సెల్ ఫోన్లు చూసుకుంటూ ఉండడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు జిల్లా కలెక్టర్ పాల్గొన్న కార్యక్రమంలో కూడా విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటూ సెల్ఫోన్లతోనే బిజీగా ఉండి వైద్యాన్ని మరిచిపోయారు ఉన్నతాధికారి పర్యటన సమయంలో కూడా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు